# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 4, జులై 2023 16 పేజీలు


## ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు



9లో...

వివరాలు 2లో..

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

- సామాన్యులకు అందుబాటులో లేని ధరలు
- తగ్గిన ఉత్పత్తి - తప్పని తిప్పలు
- ధరలను నియంత్రించాలంటున్న జనం



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త : నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల భారంగా పరిణమించి ఒక వైపు జనం నానా అవస్థలు పడుతుంటే మరో వైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవు. ఉల్లిగడ్డలు పక్కన పెడితే మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. రోజు వారీ కూలీల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసే పరిస్థితులు కనిపించడం లేదు. పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీల ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురి




### నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన

# పూర్తి చేయాలి

- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3 వేల మందికి గృహలక్ష్మి పథకం అమలు
- ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- రైస్ మిల్లుల సామర్థ్యం మేర పని చేసేలా చర్యలు
- బీసీ కులవృత్తులు ఆర్థిక సహాయం దరఖాస్తుల పరిశీలన
- రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

2లో..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి

2లో..

# అట్రాసిటి కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులకు త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం చేకుర్చేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.



2లో...

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

### ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు.

# నిర్ధేశిత ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోడు భూముల పట్టా పంపిణీ కార్యక్రమాన్ని మరో 4 రోజుల్లో పూర్తి చేయాలని,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3వేల మంది చొప్పున గృహలక్ష్మి క్రింద 3 విడతల్లో లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులు,విత్తనాల కొరత రాకుండా కలెక్టర్లు ప్రేత్యేకంగా పర్యవేక్షణ చేయాలని,ధరణిలో నూతన పట్టాదారులు లక్షా 56 వేల మంది బ్యాంకు వివరాలు సేకరించి అప్‌లోడ్ చేయాలని సిఎస్ సూచించారు.అయిల్‌ఫామ్ సాగు ప్రతి నెలకు లక్ష్యాలను నిర్ధేశించుకొని పనిచేయాలని అన్నారు.ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని సిఎస్ ఆదేశించారు.జిల్లాలో 20 శాతం మేర రైస్ మిల్లులను తనిఖీ చేయాలని,ప్రతి రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం,పూర్తి సామర్థ్యంతో రైస్‌మిల్లు నడుస్తుందా తదితర అంశాలను పరిశీలించాలని సిఎస్ ఆదేశించారు.తెలంగాణకు హరితహారం క్రింద,గ్రామాల వారిగా మొక్కలు నాటేందుకు అవసరమైన మేర ఉపాది హామీ పథకం క్రింద పిట్టింగ్ పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు.బిసి కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం కింద వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని,రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకు జిల్లా వారిగా ప్రతినెలా గ్రౌండ్ చేయాల్సిన యూనిట్లపై లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని,జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ చేయాలని అన్నారు.జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన గ్రౌడింగ్ పూర్తి చేయాలని సిఎస్ సూచించారు.గ్రామాలలో నిర్మించిన స్మశానవాటికలో త్రాగునీటి సరఫరా,విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ పేర్కొన్నారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ,జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తామని,లక్ష్యాలను అనుగుణంగా పంట సాగుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాకు మంజూరైన 132 పంచాయతీ భవన నిర్మాణాలను త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో వేదపండితులు ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందించారు. వారివెంట సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, టౌన్ ప్రెసిడెంట్ రేగుల సంతోష్‌బాబు ఉన్నారు.

# అట్రాసిటి కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజి తురువాయి..

కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసులో ఎంక్వైరి వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. అదిశగా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో అట్రాసిటి కేసులను త్వరిగతిన పరిష్కరించేదుకు బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దళిత బంధు పథకం క్రింద లబ్ధిదారులకు వారి సూచన మేకు సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా వారికి అనుభవం దక్షత ఉన్న రంగాలలో యూనిట్ల గ్రౌడింగ్ చేశామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు ఎస్పి చంద్రయ్య, వేములవాడ అర్డివో పవన్ కుమార్ ,డిఎస్పి నాగేంద్ర చారి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, రాఘవేంద్ర, తిరుపతి, లఖావత్ తిరుపతి, సుధాకర్, ఈశ్వర్, రాంచదర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

మొదటి పేజి తురువాయి..



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. మొత్తం 72 అర్జిలు రాగా, రెవెన్యూ సంబంధించినవి 39 కాగా, మిగతా 33 అర్జిలు వివిధ శాఖలకు చెందినవి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలున్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త

ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజలు అందించిన ధరఖాస్తులను స్వీకరించారు. డోర్నకల్ మండలం అమ్మపాలెంకు చెందిన వంకాయల అనిత కొత్తగా రేషన్‌కార్డు ఇప్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లాకేంద్రంలోని గోపాలరావునగర్‌కు చెందిన బానోత్ అశోక్ గత 15సంవత్సరాలుగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎక్స్‌రె టెక్నిషియన్‌గా ఔటోసోర్సింగ్‌లో పనిచేస్తున్నానని జిల్లాకు మెడికల్ కాలెజి వచ్చినందున వేరేచోటకి బదిలీ కాకుండా ఐసియు విభాగంలో ఖాలీగా ఉన్న రెడియోగ్రాఫర్ పోస్టుకు బదిలీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలలో స్వచ్ఛతపారామిటర్స్‌ను స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. పారిశుద్ధ్యం, మన ఊరు, మనబడి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లలో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగు పరిచేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ పోడు భూముల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ సమర్ధవంతంగా నిర్వహించినందుకు జిల్లాలో 14,205 అభ్యర్థులు పాల్గొన్న గ్రూప్–4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో 2021–22 జిల్లా అన్నిశాఖలకు సంబందించిన గణంకాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ గ్రీవెన్స్ సెల్‌లో డి.ఆర్.డి.ఒ సన్యాసయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

మొదటి పేజి తురువాయి..

చేస్తుంది. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, కాకరకాయ, క్యాప్సికం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు పెరిగాయి. కిలో మిర్చి రూ. 120 నుండి 150 వరకు, బీన్స్ రూ. 120 నుండి 160, టమాట రూ. 100, చిక్కుడు కాయలు రూ. 70 నుండి 100 ధర పలుకుతుంది. మిగిలిన కూరగాయలు కూడా కిలో రూ. 50 నుండి 80 వరకు చేరింది. ఒక్క బంగాళాదుంప మాత్రం కిలో రూ. 30 నుండి 35 వరకు ధర పలుకుతుంది. అల్లం కిలో ధర రూ. 300 చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ధరలు రిటైల్ మార్కెట్‌లో విపరీతంగా పెరిగాయి. రైతుబజార్లలో కొంత మేరకు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ రిటైల్ దుకాణాల్లో మాత్రం ధరలు అందుబాటులో లేవు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేసుకోక తప్పడం లేదు. కూరగాయల పంటలు ఆశించిన స్థాయిలో సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగి ఈ క్రమంలో ధరలు కూడా పెరిగాయి. వాతావరణం అనుకూలించక నిర్దేశించిన ఎకరాల్లో కూరగాయలు సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ ఏడాది వేసవిలో అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల వానకు సాగు చేసిన కూరగాయల పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్య ంగా ఏప్రిల్, మే మాసాల్లో రెండు, మూడు పర్యాయాలు అకాల వర్షాలు, వడగండ్ల వానలు వచ్చిన సంగతి తెలిసిందే. వేలాది ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపధ్యంలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న రా ష్ట్రాల నుండి సైతం దిగుమతి చేసుకునే పరిస్థితులు అనుకూలంగా లేవు. ఉత్పత్తి తగ్గి వినియోగం పెరగడ ంతో ధరలు కూడా పెరగక తప్పడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కూరగాయలకు దూరం కాక తప్పదు. తక్కువ ధరకు వచ్చే ఆలుగడ్డ వంటి కూరగాయలతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు కూరగాయల ధరల పెరుగుదల భారమైంది. తమకు ప్రభుత్వం చెల్లించే బిల్లులు పెరిగిన కూరగాయల ధరలను పోల్చుకుంటే మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించలేమంటున్నారు. అప్పుల పాలు కాక తప్పదని వాపోతున్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టళ్లలో కూడా టెండర్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కూరగాయల ధరలు పెరగడంతో నష్టం వస్తుందని టెండర్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏటా కూరగాయల పంటల సాగు తగ్గుతుంది. ఒక వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెరగడం, అధికంగా శ్రమ పడాల్సి రావడం తదితర కారణాలు మరో వైపు వెంటాడుతుండడంతో రైతులు ముందుకు రావడం లేదు. కూరగాయల సాగు పట్ల ఉత్సాహం చూపడం లేదు. ఆరుగాలం కష్టించి కూరగాయల పంటలు సాగు చేయగా తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుంది. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గుతుంది. కొందరు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా కూరగాయల ధరలను అదుపు చేయడంలో పాలకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజావాణి సమస్యలను
# సత్వరంగా పరిష్కరించాలి

ప్రభాతవార్త– హన్మకొండ:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 118 ఫిర్యాదుల అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో డీర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీఆర్వో వాసుచంద్ర, సీపీవో సత్యనారాయణరెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ప్రజావాణి పిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను సోమ వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషే కార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు- సతీమణి సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించు కొని, సాయిబాబా ఉత్స వమూర్తికి పంచామృతాభిషేకాలు చేప ట్టారు. మధ్యాహ్న సమయంలో స్వామి వారి పల్లకిసేవ చేపట్టగా, ఎమె ్మల్యేతో పాటూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పల్లకిని ి. ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ చిద్రాల భూమయ్యలతో పాటూ ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

## గడపగడపకు బీజేపీ

కథలాపూర్, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు గానూ మండలంలోని దూలూర్, కథలాపూర్ గ్రామాల్లో బీజేపీ మండల శాఖ, బూత్ కమిటీల ఆధ్వర్యంలో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ స్టిక్కర్లను గోడలకు అతికించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పక్కా ప్రణాళికతో నరేంద్రమోదీ రైతుల సంక్షమం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జి జశ్వంత్, మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, బద్రి సత్యం, వెంకటేశ్వర్‌రావు, మల్యాల తిరుపతి, ప్రతాప్, ప్రమోద్, లక్ష్మీనర్స య్యా, రవీందర్‌రెడ్డి, గంగాధర్, రాజరెడ్డి, వినోద్, రాజు, వెంకటేష్, రాజేష్, జలేందర్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## రోడ్డు ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేకు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కాల్వగడ్డ నుండి రామేశ్వర ఆలయం, పోచమ్మగుడి, జడ్పీ బాయ్స్ సూ ్కల్, మజీద్ వరకు కోల్‌తార్‌రోడ్ వేయాలని కోరుతూ కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు కాలనీ వాసులు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు మీదుగా సంగెం, నాగులపేట్ తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి నాలుగు వాడలకు ఇదే దారి ముఖ్యమని, వాగు ప్రాంతంలో దహన సంస్కారాలు, సూఫీ దర్గాకు వెళ్లడానికి ఈ రోడ్డు ప్రాముఖ్యతను ఎమె ్మల్యేకు వివరించామన్నారు. స్పందించిన ఎమె ్మల్యే రోడ్డు వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్స్ ఎండి అన్వర్, ఎండి.ముజాఫర్ అహ్మద్, రహీం, కాలనీవాసులున్నారు.

## సేవాదళ్ అధ్యక్షునికి సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా యువతకు ఆదర్శంగా నిలుస్తూ పట్టణంలో సేవాదళ్‌ను స్థాపించి గత కొని ్న సంవత్సరాల నుండి రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు ఇటీవల జాతీయ సేవా పురస్కారం అందుకున్నాడు. కాగా పురస్కారం అందుకున్న నాగరాజును బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు అన ్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సి లర్ జిందం లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు గిరి ప్రదక్షణ చేసిన ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాతవార్త



గురు పౌర్ణమి సందర్భంగా కొండగట్టు అంజన్న ఆలయంలో చొప్పదండి ఎమె ్మల్యే సుంకె రవిశంకర్ దంపతులు గిరి ప్రదక్షణ చేశారు. కొండగట్టు దిగువ స్టేజి వద్ద శ్రీఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. పెద్ద ఎత్తున రామలక్ష్మణ జానకీ జైబోలో హన్మాన్‌కీ అంటూ నినాదాలు చేస్తు గిరి ప్రదక్షణ చేస్తుండడంతో ఎమ్మెల్యే వెంట పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రదక్షణలు చేశారు. గిరి ప్రదక్షణ అనంతరం శ్రీఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పక్షాన ఎమె ్మల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించి, ఘనఉ సన్మానించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



జమ్మికుంట, ప్రభాతవార్త.

జమ్మికుంట మున్సి పల్ పరిధిలోని సాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జమ్మికుంట మున్సి పల్ చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్‌చైర్ పర్స న్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సె లర్ శ్రీపతి నరేష్ స్వర్ణలత దంపతులు, రవి కాంటి రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## జై భీమ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్‌ల పంపిణీ

తుర్క పల్లి ప్రభాతవార్త:



మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో జై భీమ్ సేవ సంఘం తెలంగాణ అధ్యక్షుడు మందాల స్వామి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదువుకుని అంబేద్కర్‌ల ఎదగాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. వారి సంఘం నుండి చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణ మాట్లాడుతూ.. ఇలాంటి కార్య క్రమం చేయడం చాలా గొప్ప విషయం అని, ఇంకా మరెన్నో చేయా లనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతి, కోశాధికారి దేవదానం, సాయి, గోపి ఆంజనేయులు, మల్లయ్య, సుమలత, మాధపురం కృష్ణ, బంటు శ్రీనివాస్, బాలయ్య, లక్మయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున ఇసుక లారీలను అరికట్టాలి

### -తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల తహసిల్దార్‌కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ రాయగిరి రోడ్డుపై నిత్యం వందలాది ఇసుక లారీలు అధిక లోడు వేసుకుని వెళ్లడంతో ప్రజల అవసరార్ధం కోసం వేసిన రోడ్లు అధిక లోడు వల్ల రోడ్లు కరవడం గుంతలు ఏర్పడి అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, ప్రజాధనం వృధా అవ్వడం జరుగుతోందని, కావున తక్షణ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, అధిక లోడు రాకుండా చర్యలు తీసుకుంటారని తహ సిల్దార్‌కు వినతిపత్రం సమార్పించారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యేంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అడ్డుకుంటామని బోనగిరి పార ్లమెంట్ మాజీ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, బీజ ేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురువు వెంకటరమణకి ఘనసన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి ఆధ్వర్యంలో నాట్య కళా మండలి కళాకారులకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర నాటకాన్ని నేర్పిస్తున్న గురువు వెంకటరమణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచులు గుండెగాని ఐలయ్య గౌడ్, కళాకారులు, కళామండలి సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చిందం ప్రకాష్

గుండాల ప్రభాతవార్త:

అఖిలభారత చేనేత సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చిందం ప్రకాష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిందం ప్రకాష్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. చిందం ప్రకాష్ నియామకం పట్ల మండల పరిధిలోని పద్మశాలి సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉరి వేసుకుని కార్మికుడు ఆత్మహత్య

చిట్యాల రూరల్, జూలై 3 ప్రభాతవార్త



ఉరి వేసుకుని వలస కార్మికుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని దశమి ఫార్మా పరిశ్రమ వద్ద సోమవారం చోటు చేసుకుంది. జార్ఖండ్ రాష్ట్రం లోహర్ధగా జిల్లా బెడల్ టాంగ్రా ప్రాంతానికి చెందిన సరోజ్ ఓర్సన్ అనే యువకుడు ఇటీవల వెలిమినేడు శివారులోని దశమి ఫార్మా పరిశ్రమలో కార్మికుడిగా చేరి అక్కడే ఉంటున్నాడు. కాగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో పరిశ్రమ బయట ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకుని సరోజ్ ఓర్సన్(21) ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం పరిశ్రమలో పనిచేసే కూలీలు చూసి పరిశ్రమ యాజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. తాను ప్రేమించిన యువతికి ఇటీవల వివాహం జరిగిందని, ప్రేమ విఫలం కావడంతోనే సరోజ్ ఓర్సన్ ఆత్మ హత్యకు పాల్పడి ఉండవచ్చని అతని స్నేహితులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుడు పంకజ్ ఓరాన్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## చర్లపల్లి సాయిబాబా దేవాలయానికి రూ. 5 లక్షలు విరాళం

నల్లగొండ, జూలై 3 ప్రభాతవార్త



గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని పలు సాయిబాబా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్లపల్లిలో హైవే రోడ్డు పక్కన నిర్మించనున్న సాయిబాబా దేవాలయానికి రూ. 5 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. రామగిరి, ముషంపల్లి రోడ్డు, విటి కాలనీ, సాయిబాబా దేవాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంజియు సెనేట్ సభ్యులు బోయపల్లి కృషాృ్ణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యామా కవిత దయాకర్, వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, మారగోని గణేష్, సింగిల్‌విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు, రావుల శ్రీనివాస రెడ్డి, నాగార్జున, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 3 ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఛలో హైద్రాబాద్ 25రోజుల కార్య క్రమంలో భాగంగా మండలంలోని లక్కవరం గ్రామంలో నూతన ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీని ఎను ్నకున్నారు. అధ్యక్షులుగా రణపంగు అజయ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రణపంగు భిక్షం మాదిగ, ప్రధాన కార ్యదర్శిగా గుండెపంగుబద్రి మాదిగ, కార్యదర్శిగా కస్తాల నజీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా రణపంగు మట్టయ్య మాదిగలను ఎన్నుకున్నారు. తదనంతరం కార్యవర్గ సభ్యులను ఎను ్నకున్నారు. ఈ కార ్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ సభ్యులు నందిగామ వినోద్ మాదిగ, మాదాసు గోపిమాదిగ, అరిగెల సైదులు మాదిగ, మహేష్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తాం

### ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

నల్లగొండ టౌన్, జూలై 3 ప్రభాతవార్త



ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు ఇవ్వాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి ఆశలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పేదల పరిస్థితి ఘోరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పేదలందరికీ ఇండ్లు కట్టిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని వారి కోరికను వమ్ము చేస్తూ వచ్చిందే తప్ప పేదలకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 64 కేంద్రాల్లో భూ పోరాటం కొనసాగుతుందన్నారు. లక్షలాది మంది పేద ప్రజలు ఇండ్లు కావాలని కోరుతుంటే ప్రభుత్వం కేవలం వందల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తుందని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో అధికార పార్టీకి చెందిన వారికే మాత్రమే ఇండ్లు కేటాయిస్తున్నారు తప్ప అర్హులైన పేదలకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాల్లో ఉంటే అట్టి భూములు భూ బకాసురులు అక్రమంగా అప్పనంగా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం విధి విధానాలను ప్రకటించిందని, ఈ విధానం ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గృహలక్ష్మి పథకం విధి విధానాలను సవరించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద నిర్మిస్తున ్న ఇండ్లకు ప్రభుత్వం రూ. 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని అన్ని గ్రామాలకు ఒకే దఫాలో ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, సిహెచ్. లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వెంకటేశ్వర్లు, దండంపల్లి సరోజ, పోలబోయిన వరలక్ష్మి, మహ్మద్ సలీం, గంజి మురళీధర్, మల్ల మహేష్, కొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య, మురారి మోహన్, చెరుకు పెద్దులు, కుర్ర శంకర్‌నాయక్, డి. రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లయకారుని మాసకళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



పౌర్ణమి తిధి సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామ లింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి అమ్మవార్లను వధూ వరులుగా అలంకరించి స్వామి వారి మహామండపంలో వేంచేయింపజేసి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నేలపట్ల లింగయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.లక్ష 50వేల చెకు ్కను గ్రామ ఎంపిటిసి చీకూరి రాజారావు, మండల బిఆర్ఎస్ యూత్ పార్టీ అధ ్యక్షులు వీరమళ్ల సుందరయ్య, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌మియా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చీకూరి సోమయ్య, దొంతగాని పుల్లయ ్య తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయాలి

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త

మండలంలో ఇటీవలి కొత్తగా ఏర్పడిన పోతినేనిపల్లి గ్రామపంచాయితీ నందు ఆసరా పెన్షన్ చెల్లింపుల కేంద్రం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త అక్షర వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ భీంపాక సైదులు డిమాండ్ చేశారు. పోతినేనిపల్లి గ్రామంలో ఉన్నటువంటి వృద్ధ, వికలాంగులు మరియు ఒంటరి మహిళలు తమకు చెందుతున్న ఆసరా పెన్షన్ తీసుకోవడానికి పక్క గ్రామమైన యడవెల్లి గ్రామానికి వెళ్ళాల్సి వస్తుందని, కొన్ని సమయాలలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే మళ్ళీ అనేక వ్యయ ప్రయాసలకోర్చి అక్కడికి వెళ్ళడం తప్పడంలేదని, అందుకే గ్రామంలోనే పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

## స్థానికుల ఉపాధికి గండి కొట్టోద్దు

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



గ్రామంలో ఏళ్ళనుండి నివసిస్తూ జీవనం సాగిస్తున్న వారి ఉపాధికి గండికొడుతూ చపకింద నీరులా విస్తరిస్తున్న మార్వాడి వ్యాపారులను నిలవరింపచేయాలని, గ్రామంలో వాళ్ళని షాపులు పెట్టన్వికుండా చూడాలని సోమవారం నార్కట్‌పల్లి వర్తక సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రాన్ని అందజేసి విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



మండలంలోని గోపలాయిపల్లిలో నెలవైఉన్న ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాలవేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి తిధి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేదోక్తంగా సుదర్శన హోమ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమిరోజుప స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం నిర్వహిసు ్తన్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల వార్త

# గల్ఫ్ కార్మిక నాయకులను కెపాసిటీ-బిల్డింగ్ శిక్షణ

**బ్యాంకాక్ సమావేశంలో మంద భీంరెడ్డి**

**గుడ్ ప్రాక్టీసెస్, క్షేత్ర అనుభవాలపై చర్చ**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఈనెల 3 నుండి 5 వరకు మూడు రోజుల పాటు గమ్యస్థాన గల్ఫ్ దేశాలలోని వలస కార్మిక సంఘాల నాయకులను కెపాసిటీ-బిల్డింగ్ (సామర్థ్య పెంపు) శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని మంద భీంరెడ్డి సోమవారం పేర్కొన్నారు.వలస కార్మికుల హక్కుల రక్షణ,సంక్షేమం కొరకు పనిచేస్తున్న వలస కార్మిక సంఘాల నాయకులు,సామాజిక కార్యకర్తలు మరింత సరిగ్గా పనిచేయడం కోసం 28 దేశాలలో విస్తరించి ఉన్న మైగ్రేంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) అనే సంస్థ సామార్థ్య పెంపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.వలస



దారుల హక్కుల ఎజెండాకు సాధికారత కల్పించే దిశగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాలకు చెందిన గల్ఫ్ వలస కార్మిక నాయకుడు మంద బీంరెడ్డి తెలిపారు.వలస శ్రామికుల కోసం ప్రభుత్వాల విధానాలు, వలస హక్కుల సంస్థలు ఉనికిలో ఉన్న ప్పటికీ కార్మికులపై హింస,దోపిడి కొనసాగుతూనే ఉన్నది.వాపస్ వచ్చిన కార్మికులకు తమ స్వగ్రామాలలో స్థిరమైన పద్దతిలో పునరేకీకరణ ప్రక్రియ జరగాలి అనే అంశాలపై చర్చ జరిగింది.వలస సంఘాల ముఖ్య నాయకులను ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమం ఉద్దేశం. సమస్యలు పరిష్కరించడంలో వారు అనుస రిస్తున్న పద్ధతులు, ఉపయో గిస్తున్న ప్రభుత్వ వ్యవస్థలు, మంచి అభ్యాసాలు (గుడ్ ప్రాక్టీసెస్) వారి క్షేత్ర అనుభవాలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నారు. సంఘాలు పరస్పర సంబంధాలు ఏర్పరచుకొని హక్కుల ప్రచార కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ దూరవిద్యా విధానంలో 2023-24 సంవత్సరానికి గాను అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల కావడం జరిగింది.ఈనెల జూలై 10వ తారీఖు నుండి ఆగస్టు 10 వరకు ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి,ఇంటర్లో అడ్మిషన్లు తీసుకోబడును.ఆలస్య రుసుముతో 31 ఆగస్టు వరకు అడ్మిషన్లు తీసుకోబడును,వచ్చే నెల సెప్టెంబర్‌లో పిసిపి క్లాసులు నిర్వహించబడును.కాబట్టి 14 సంవత్సరాలు నిండిన బడి మధ్యలో మానేసిన వారు ఎవరైనా 10వ తరగతి పరీక్ష రాయుటకు అర్హులు. ఇంటర్మీడియట్ మానివేసిన వారు ఇంటర్లో ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం కలదు.ఈ కోర్సులో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ,ఇష్టమైన ఏవైనా ఐదు సబ్జెక్టులతో ఒకే సంవత్సరంలో కోర్స్ పూర్తి చేయవచ్చు.వివరాలకు అనుమల్ల శ్యామ్ ఏఐ కో ఆర్డినేటర్, తపోవన్ హైస్కూల్,బైపాస్ రోడ్డు,జగిత్యాల నందు సంప్రదించగలరు.సెల్ నంబర్.9849266786,9849878241.

## పొలాసలో గడప గడపకు బిజెపి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేండ్ల సుపరిపాలనను పురస్కరించుకొని మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా సోమవారం పొలాస గ్రామంలో గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు.పొలాస శక్తి కేంద్రం ఇంచార్జ్ ఒల్లాల రాజశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి,పన్నాల తిరుపతిరెడ్డి,రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి మోడీ పాలనపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,బిజెపి మండల కార్యదర్శి మేళ్ల దామోదర్,బిజెవైఎం అధికార ప్రతినిధి కురుమ రమేష్,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సాంబార్ కళావతి,మల్లీశ్వరి,బూత్ అధ్యక్షులు నత్తి నాగరాజు,కుర్మ రాజు,సంఘ తిరుపతి బండపల్లి రామ్,మెల్ల లక్ష్మిరాజం,మిల్కురి రాజన్న,భుమేష్,గడ్డి మల్లేషం,తోట సత్యం,రెంటం తిరుపతి,రెంటం గంగారెడ్డి,సిరికొండ శ్రీకాంత్,లక్ష్మినారాయణ,ఉమ్మడి శ్రీను,కళ్యాణ్,రోహిత్,నడిపి గంగన్న,రాజు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామ సర్పంచ్ మునుగోటి లక్ష్మన్‌రావు అన్న రంజిత్ రావు నిన్న సాయంత్రం గుండె పోటుతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట ఎంపిటిసి మల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు దూడ వెంకటేష్,నాయకులు బత్తుల శ్రీధర్,బాపురపు నాగరాజు,పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్తక వ్యాపారులతో సమావేశం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



భద్రతపరమైన విషయాల గురించి అవగాహన కలిగించేందుకు స్థానిక పోలీసులు వర్తక వ్యాపారులతో పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశంలో వ్యాపారులకు సిసి కెమెరాల అవశ్యకత గురించి వివరించారు.తాము వ్యాపార నిర్వహించి షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు సంచ రిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏదైనా నేసంఘ టన చోటు చేసుకుంటే తమకు,తమ సిబ్బందికి లేదా 100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇవ్వవచ్చునని పేర్కొన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.సమావేశంలో ఎస్సై దత్తాద్రి,వర్తకసంఘం అధ్యక్షులు అక్కనపెల్లి రాజేంధర్, పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

**- మండల విద్యాధికారి వేణుకుమార్**

*గంగాధర ప్రభాతవార్త:*

గంగాధర మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో క్రీడా పాఠశాల ఎంపికలు ఉంటాయని మండల విద్యాధికారి వేణు కుమార్ తెలిపారు. క్రీడా మైధానంలో ఈనెల 6న 4వ తరగతి పిల్లలకు, 7న 5వ తరగతి పిల్లలకు పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ప్రతిభ చూపిన 20 మంది క్రీడాకారులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. 4వ తరగతి వారు 31.08.2012 నుండి 31.08.2023 మధ్య జన్మించిన వారు, 5వ తరగతికి 31.08.2011 నుండి 31.08.2012 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఏదెని గుర్తింపు పొందిన పాఠశాలలో అదే తరగతి చదువుతున్న పిల్లలు అర్హులని అన్నారు. ఎత్తు బరువుతోపాటు నిర్వహించు పోటీలు30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 10 మీటర్ల షటిల్ రన్స్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికిల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టేస్టు ఏవేని ఇతర వివరాలకు మండల సీనియర్ పిఇటిలు రాజ్‌గోపాల్ 9441135440, దత్తాత్రి 9849976087 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో బహిరంగ వేలం

*ఓదెల,ప్రభాతవార్త :*

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో 1 స్వీట్ హౌస్,2.హోటల్,3 మానియల్ సామాగ్రి,4 గాజులు అమ్ముకొను లైసెన్సు హక్కు పొందుటకు తేదీ 5 జూలై 2023 బుధవారం రోజున ఆలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును కాలపరిమితి 14 జూలై 2023 నుండి ఉగాది 2024 వరకు లమ్ముకోబడును ధర వత్తు సొమ్ము 25000 చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొని ఆయల అభివృద్ధికి సహకరించాలని ఆలయ ఈవో బి.సదయ్య తెలిపినారు.

## పట్టపగలే కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న దుండగులు

**- కాపర్ వైర్ దొంగిలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం**

*గంగాధర ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాగిరెడ్డిపూర్ గ్రామ వరదకాలువ పరిసర ప్రాంతాలలో కరెంటు మోటర్ నుండి స్టార్టర్ వరకు బిగించిన కాపర్ వైర్‌ను దొంగిలిస్తూ సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు చోటు చేసు కుంటు న్నాయని ఆరో పించారు. గ్రామస్తుల వివరాల మేరకు సోమ వారం నాగిరెడ్డిపూర్ శివారు ప్రాంతాలలో పట్టపగలే కాపర్‌వైర్ దొంగిలించడం వరస దొంగతనాలతో దుండగులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఒకవైపు అకాల వర్షాలు పడక నష్టాల పాలవుతున్న సమయంలో దుండగలు దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలతో వేలాది రూపాయలు నష్టపోవల్సి పరిస్థితి ఏర్పడిందని ఆవేదనచెందుతున్నారు. కాపర్ వైరు దొంగిలించడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వరద కాలువ నుండి పంట పోలలకు సరఫరా జరిగే రైతుల మోటర్లకు ఈ నష్ట జరుగుతుందని అధికారులు స్పందించి మోటర్ వైరు, తదితర వస్తువులు దొంగిలించే వారిపై నిఘా ఉంచాలని రైతులు ఆవేదన అన్నారం మల్లేశం, మొగిలిపాలెం శ్రీనివాస్ తదితరులు కోరుతున్నారు.

## ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



స్పోర్ట్స్ పాఠశాలలో విద్య నభ్యసించేందుకు సోమ వారం ఎలి గేడు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంపిక పోటీ లను నిర్వ హించిన్లు మండల విద్యాధికారి కవిత తెలిపారు. నాలుగవ,ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో రాములపల్లి ఎంపీపీ ఎస్ విద్యార్థి బి.అర్జున్ ఎంపియుపిఎస్ నర్సాపూర్ విద్యార్థిని రక్షిత,ఎలిగేడు ఎంపి పిఎస్ విద్యార్థి అక్షయ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్‌రెడ్డి,పీఈటీలు శ్రీనివాస్,రాజేందర్, వెంకటేష్, శ్రీకాంత్, నర్సాపూర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి,రాములపల్లి ఉపాధ్యా యుడు వెంకటేశ్వర్లు,సిఆర్‌పి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నవోదయ సీట్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎంఈఓ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

2022,2023 నవోదయ ఎంపిక పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల ఎంపియుపిఎస్ నాగులపల్లి విద్యార్థి కుంద ఆశ్విత సాయిని సోమవారం మండల విద్యాధికారి కవిత అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి నవోదయ పాఠశాలలో సీటు సాధించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.



# మెటుపల్లి వార్త

## ఎలక్ట్రికల్ ఎల్టి మిషన్ అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఇల్లెందుల మనోజ్కి ఉపాధి నిమిత్తం కొరకు ఎలక్ట్రికల్ ఎల్టి మిషన్ను బిజెపి నియోజకవర్గ నాయకుడు పూదరి కార్తికేయ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు ముత్యాల రాజీవటేల్, నాగుల వినోద్గౌడ్, కొండా రాజశేఖర్, గన్నారపు సురేష్, ముస్కారి రాకేష్, బెజ్జారపు సంతోష్, ముస్కారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర ఆలయంలో అన్నదానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్పల్లి గ్రామంలోని మహేశ్వర ఆలయంలో ప్రతి నెల మొదటి సోమవారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాను నిర్వహించారు. కాగా అన్న దాన నిర్వహకులుగా బక్కోల నారాయణ-రాధ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను సైతం వదలని నాయకులు

### -బోర్వెల్ వేయకుండానే నిధులు మాయం...?

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ప్రతి మనిషికి చివరి మజిలీ అయినా స్మశాన వాటికను కూడా ఇక్కడి ప్రజాప్రతినిధులు వదల్లేదు. వివరాల్లోకి వెళితే... మల్లాపూర్ మండలం లోని వాల్గొండ గ్రామ శివారులోని ప్రభుత్వ నిధులతో వైకుంఠదామాలను నిర్మించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి గ్రామా నికి చెందిన మనుషులు మృతి చెందితే పక్కనే గోదావరి నది ఉన్నప్పటికి తరుచు స్నానాలకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వ నిధుల నుండి మంజూరైన బోర్వెల్ను వేయకుండానే సంబంధిత నిధులను గ్రామ ప్రజాప్రతినిధులు మాయం చేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కనీస అవసరాలైన స్మశాన వాటిక వద్ద బోర్వెల్ను ఇప్పటికి లేక పోవడం పట్ల గ్రామ స్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికా రులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమ సమ స్యను పరిష్కా రించా లని గ్రామస్థులు కోరుతున్నారు.



**అధికారులు త్వరగా స్పందించి న్యాయం చేయాలి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు క్యాతం వెంకటరెడ్డి**

గ్రామంలో వైకుంఠదామం వద్ద బోర్వెల్ లేకపోవడంతో ప్రజలకు ఎవరైనా మృతి చెందితే స్నానా లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. బోర్వెల్కు పైసలు మంజూరైన పనిచే యకుండానే బిల్లులు తీసు కోవడం సరైనది కాదు. ఇప్పటికైనా అధికారులు, నాయ కులు స్పందించి తమ గ్రామ సమస్యను పరిష్కా రించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతాం.

# డ్రమ్ సీడర్తో నేరుగా విత్త విధానంపై క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సు

మెట్పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్పల్లి మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో రాజారాపు భూమేశ్వర్ రైతు పొలంలో డ్రమ్ సీడర్తో వరిని నేరుగా విత్తి విధానంపై క్షేత్ర స్థాయిలో సోమవారం రైతులకు మండల వ్యవసాయాధికారి షాహిద్ అలీ అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ డ్రీమ్ సీడర్తో వరిని నేరుగా విత్తుకోవడం వలన రైతులకు నారు పెంచే సమయం 30రోజులు, నాటు వేసే కూలీల ఖర్చు ఎకరాకు సుమారు రూ.5వేల వరకు ఆదా అవుతుందని, మొక్కల సంఖ్య సమానంగా ఉండటం, చిడపీడలు, దోమ ఉధృతి తక్కువగా ఉండడం, ఎరువులు పురుగు మందుల పిచికారి సులభంగా ఉంటుందని, మామూలు పద్దల కంటే వరిని నేరుగా విత్తడం వలన వరిలో పిలకలు ఎక్కువగా వచ్చి దిగుబడి ఎకరాకు సుమారుగా 3,4 క్వింటాళ్ల వరకు ఎక్కువ దిగుడి వస్తుందని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చన్నారు. పంట కొతకు సుమారు 10 నుండి 15రోజులు ముందుగాని ఈ డ్రమ్ సీడర్ వద్దతిలో రావడం జరుగుతుందని సూచించారు. రైతులకు రోజు వారీగా రూ.250 చొప్పున ఎఇఒ దగ్గర కిరాయి తీసుకుని డ్రమ్సీడర్తో సాగు చేసుకుని కూలీ ఖర్చులను



ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్లచిట్టాపూర్ ఎఇఒ బి.వినోద్, సర్పంచ్ బద్దం శేఖర్రెడ్డి, రైతు సమన్వయ కర్త కుంట జనార్ధన్, గంగాధర్, కారంగుల మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వంగా సుందరంగా మహాలక్ష్మి దేవాలయం

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఆషాడ మాసం సందర్భంగా ఈనెల 5న బోనాల పండగ ప్రారంభం కానున్న నేపథ్యంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్గౌడ్ ఆదేశాల మేరకు పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం పరిసరాలలో మున్సిపల్ పారిశుధ్య పనులను సోమవారం చేపట్టారు. ఈ సందర ంగా ఆలయా పరిసరాలలోని చెట్లను కటింగ్ చేస్తూ రంగులు అద్ది సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ముజీబ్, జనార్ధన్, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ఆలయ అభివృద్ధికి నిధులు అందజేసిన ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట్లో వాల్మీకి కుటుంబ సభ్యుల ఆరాధ్య దైవమైనటువంటి వాల్మీకి మహర్షి ఆలయం అభివృద్ధికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు రూ.3.68లక్షల నిధుల చెక్కును సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాల్మీకి బోయ కుల సంఘాల జిల్లా అధ్యక్షుడు మినుగు చంద్రశేఖర్కు సోమవారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసింహారావు, వెంకటి, కునుమల ఆశాలు, జోగుల రెడ్డి, బొండ్ల రాజరెడ్డి, రవి, దశరెడ్డి, రాజేష్, తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏనుగు రవీందర్రెడ్డి పార్టీ కోసం అంకితబావంతో పనిచేస్తున్న నాయకుడని గ్రంథా లయ సంస్థ చైర్మెన్గా అవకాశం కల్పిస్తే అద్భుతంగా పనిచేసే రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపిన వ్యక్తిని నాడు ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడిన వ్యక్తిని నేడు ప్రభుత్వంలో అవకాశం కల్పిస్తే గ్రంథాలయ చైర్మెన్గా అద్భుతంగా పనిచేసిన వ్యక్తని అన్నారు. పార్టీ విస్తరణలో భాగంగా మంత్రి కేటీఆర్




ఆదేశాల మేరకు మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాల్లో కూడా వెళ్లి పని చేస్తున్నటువంటి నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, రైతుబంధు వెంకట రమణారెడ్డి, బత్తిని సంపత్, పట్టణ కౌన్సిల్ ఫోరం కన్వీనర్ మాదారి శ్రీను, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మహేశుని సంధ్య మల్లేశం, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, దండెక్రిష్ణ, చొప్పదండి నియోజక వర్గం యూత్ ఇంచార్జి బందారపు అజయ్కుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మారం యువరాజ్, చోటు, పెద్దెల్లి అనిల్, నరేష్, శ్రావణ్, అనిల్, మావురం మహేష్, బీసవేణి రాజశేఖర్, రవితేజ, ముద్దం కుమార్, కస్తూరి శ్రీదర్, వడ్లకొండ శ్రీనివాస్, కుమార్, సందీప్, మణిశంకర్ రెడ్డి, కదారి వెంకటేష్, నరేష్, రాజేందర్, రాజు, చింటూ, నితిష్, నాగరాజు, గసికంటి సంజీవ్, 100 మంది యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో పెద్దమ్మతల్లి పట్నాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మండల కో ఆప్షన్ సభ్యులు షఫిక్ రహ్మాన్పాషా, బిఆర్ఎస్ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ దీటి మధు, పిఎసిఎస్ డైరెక్టర్ గజ్జెల శంకర్, నాయకులు కుందేల్ల బాలకిషన్, బొమ్మరవేణి భూమయ్య, సింగసాని మల్లేశం, గసికంటి



సోనియా కుమార్, కల్లెం రవీందర్ రెడ్డి, దీకొండ రమేష్, సురేష్, కుమర స్వామి, ప్రభాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, దీకొండ సాగర్, పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షునిగా కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గ్రామానిక చెందిన యువ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కార్యవర్గాన్ని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గోపు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా గడ్డం తిరుపతిరెడ్డి, గంటల విద్యాసాగర్ రెడ్డి, దామేర మదుసుదన్ రెడ్డి, కోశాధికారిగా ఎల్లాల సంతోష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎల్లాల తిరుపతిరెడ్డి, ఎల్లాల స్వామిరెడ్డి, గోపు స్వామి రెడ్డి, గంటల శ్రీనివాస్ రెడ్డి, గోపు భీంరెడ్డి, గుజ్జుల వెంకటరమణారెడ్డి, ఎల్లాల ఆదిరెడ్డి, నల్లా రాజేశ్వర్ రెడ్డి, ముదిగంటి ప్రభాకర్ రెడ్డి, బద్దం గంగారెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైనా కేతిరెడ్డి మణిశంకర్రెడ్డి మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనలకు లోబడి శక్తివంచన లేకుండా సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపిపి పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంనరదంలో బిసి బంధు పథకం ద్వారా విశ్వనాథుల వినయ్ ఏర్పాటు చేసిన కార్పెంటరీ వర్క్‌షాప్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపీపీ పడగల మానస రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అన్ని వర్గాలు ఆర్థికంగా బలోపేతమయ్యే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్‌లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ కేటిఆర్‌లు పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిరంతరం బిఆర్ఎస్ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రాఘవేంద్ర, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, మైనార్టీ నాయకులు ఎండి హామీద్, బిఆర్ఎస్ నాయకులు విశ్వనాథంల రమేష్, నాయకులు మచ్చ శ్రీనివాస్, విశ్వనాథుల మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**- పల్లకీసేవలో జడ్పిటిసి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు**

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలో గురుపూర్ణిమ పురస్కరించుకొని రుద్రంగి మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం జడ్పిటిసి గట్ల మీనయ్య ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు, స్వామివారికి ఉదయం 6 గంటలకు వేద మంత్రాలతో, పంచామృత అభిషేకం జరిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం నుండి ప్రారంభమైన బాబా పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకీసేవకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తీపిరెడ్డి



వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్స య్య, తీగల శ్యామ్‌రావు, ఎంగల మల్లేశం, బాసని భూమయ్య, పడాల శంకరయ్యలతో పాటు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో రుద్రంగి విద్యార్థుల ప్రతిభ

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థులు తూం సందీప్, సిహెచ్ హర్షశ్రీలు సోమవారం ప్రకటించిన నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తూం సందీప్ 2996, సిహెచ్.హర్షశ్రీ 9567 స్టేట్ ర్యాంకు సాధించారు. తమ పాఠశాలలో చదివి నీట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులు తూం సందీప్, సిహెచ్.హర్షశ్రీలను పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్స య్య, పడాల సురేష్, ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివి ఇప్పటి వరకు ఏడుగురు మెడిసిన్ సీట్లు సాధించారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయికి ఎదగాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు. గ్రామీణ స్థాయి నుండి వచ్చి నీట్, ఎంసెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# తహసీల్దార్ కార్యాలయంలో జనహిత

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



జనహిత కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని తహసీల్దార్ విజయలలిత తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో జనహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. జనహితలో సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితుల పట్ల తహసీల్దార్ విజయ లలిత వ్యవహరించిన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదిదారున్ని కూర్చులో కూర్చొబెట్టి, సమస్యలను పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

**చందుర్తి, ప్రభాతవార్త :**



వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికీ నేటికి పూర్తిస్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు నాటిన పత్తి మొలకలు ఎండిపోతున్నాయని, వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మహిళలు గ్రామ దేవతలకు సోమవారం జలాభిషేకం చేశారు. గ్రామ సర్పంచి అంబీరు కల్పన-నరేష్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామంలోని హనుమాన్, పోచమ్మతల్లి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో మంచినీరుతో జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో నీటి బిందెలను పెట్టి బతుకమ్మ ఆడారు.

# ఎస్సీ ఎస్టీ కేసు విచారణలో డీఎస్పీ

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో డీఎస్పీ నాగేంద్రచారి విచారణ చేపట్టారు. చెక్కపల్లి రోడ్డులోని వ్యవసాయ భూమి వద్ద జరిగిన గొడవలో దెగావత్ లావణ్యను దగ్ర మోహన్, మామిండ్ల మల్లయ్య, మామిండ్ల వెంకటేశం, మామిండ్ల దేవరాజంలు కలిసి ఆమెను కులం పేరుతో దూషించినట్లు కేసు నమోదు కాగా అట్టి కేసులో డీఎస్పీ విచారణ చేపట్టారు.




# చిన్నారి సిద్దార్థ్‌ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన చల్లా

**రామగిరి-ప్రభాతవార్త**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి.రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారుపాకల సతీష్ (35) అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ ని లారీ ఢీ కొట్టడంతో కారుపాకల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ (06) రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి.వెంటనే స్థానికులు సిద్దార్థ్ ని హుటాహుటిన హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తరలించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి గాంధీ హాస్పిటల్ కి వెళ్ళి చికిత్స పొందుతున్న చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పి,సిద్దార్థ్ త్వరగా కోలుకోవాలని వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందించారు.

# విద్యార్థులకు జిఎం అభినందనలు, ప్రశంసా పత్రాలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



జెఎన్‌టియు మంథని మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సోమవారం తన ఛాంబర్‌లో అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిడికె 7ఎల్ఇపి గనిని పర్యాటక కేంద్రంగా తయారు చేసినప్పుడు గనిని వీక్షకుల సందర్శనకు వచ్చినప్పుడు వారికి పూర్తి అవగాహన కల్పించి, వెలుపల భూగర్భగని యొక్క నమూనాను కళ్లకు కట్టినట్లు రెండు నమూనాలు వర్చువల్ కోల్ మైన్, షాఫ్ట్ వైడింగ్ సిస్టంను తయారు చేసినందుకు గాను జిఎం వారిని అభినందించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ తదితరులున్నారు.

# అన్నప్రసాద వితరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ భవానీ దీక్ష యజ్ఞ సేవా సమితి గురు భవానీ కట్టా సురేష్ ఆధ్వర్యంలో ప్రతీ పౌర్ణమి లాగే అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని సోమవారం నిర్వ హించారు. కార్యక్రమంలో భక్తులు తోడేటి రాజేశ్వరీ, బుద్దె సరస్వతి, గుర్రాల కోటేశ్వరీ, వెలకంటి దివ్యజ్యోతి, తోటగిరి రాజేశ్వరీ, పోతరవేని మహేశ్వరీ, గోపి, పెగడ మంజుల, సతీష్, గూడేపు రమేష్, రాంబాబు రాజయ్య, రఘుపతి, సదానందం, వెంకటేష్ తదితరులున్నారు.

# భక్తిభావంతో పులకించిన సాయి సన్నిధి

**- బారులు తీరిన భక్తులు - దర్శించుకున్న ప్రముఖులు**



**వేములవాడ, ప్రభాతవార్త :** గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణ శ్రీ సాయి సన్నిధిలో సాయి నామంతో మార్మోగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, ప్రముఖులు సాయిబాబాకు పాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిని దర్శించుకోవడానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో రావడంతో క్యూలైన్లు రద్దీగా మారాయి. బాబాను దర్శించుకున్న అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, వేములవాడ డీఎస్పీ నాగకేంద్రచారి, నాయకులు పుల్కం రాజు, రామతీర్థపు రాజు, వేములవాడ సాయిబాబా ఆలయ చైర్మన్ వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు కోనమ్మగారి నాగరాజు, కార్యదర్శి గంప రాజేందర్, సభ్యులు బండారి కుమార్, కూర రమేష్, పీచర రవీందర్‌రావు, ఎంబెరి నర్సయ్య, తొగరి వెంకటేష్, తడగొండ కృష్ణస్వామి, రైకనపాట శ్రీనివాస్, నాగుల యాదగిరి, 150 సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి నిందితుల అరెస్ట్

**- 1 కేజీ 470 గ్రాముల గంజాయి, ప్యాకింగ్ కవర్లు స్వాధీనం**
**- తంగళపల్లి మండలం మండేపల్లి శివారులో నిందితుల పట్టివేత**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం మండేపల్లి శివారులో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ ఉపేందర్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మండేపల్లి శివారులోని రామాలయం గుడి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా ఎండీ అహ్మద్ అలియాస్ అహ్మద్ పాషా, గడదస్ శివ అలియాస్ శ్రీకాంత్, తాళ్లపల్లి ప్రణయ్ అనే ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 1 కేజీ 470 గ్రాముల గంజాయి లభించగా వారిని పట్టుకొని విచారించగా నాందేడ్‌లోని గుర్తుతెలియని వ్యక్తుల వదనద కొనగోలు చేసి జిల్లాకు తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలిపారు. దీంతో ముగ్గురిని స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకోవడంలో నరపముఖ పాత్ర పోషించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బంది నరేందర్, కార్తీక్, తిరుపతి, శ్రీనివాస్‌లను సిఐ అభినందించారు. గంజాయి , మత్తు పదార్థాలను సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని, గంజాయి సంబంధిత సమాచారం ఉంటే పోలీసు వారికి లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలో గోపనయంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బంది నరేందర్ కార్తీక్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నుల పంపిణీ



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్నకొండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నోట్ పుస్తకాలను పెన్నులు పంపిణీ చేశారు. యువ నాయకులు కోలపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అమరగొండ రాజేష్ ,బీరయ్యలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఉపసర్పంచ్ సమ్మయ్య, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు మచ్చ రమేష్, వార్డు సభ్యులు చికట్ల అర్జున్, గట్టు బాబు, యువ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, మహేష్, శశి, శేఖర్, రవిచందర్, శివుడు, అజయ్, రవి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పొరపాటుతో ఏడేళ్లుగా తిరుగుతున్నాం

**- పాసు పుస్తకం ఇప్పించండి - జిల్లా కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అధికారులు చేసిన పొరపాటు వల్ల తమ వ్యవసాయ భూమిలోని ఎకరం 15గుంటలు ఇతరుల పేరు నమోదు అయ్యిందని సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమి వారసులు వేముల రాజు, వేముల పోచమల్లు మాట్లాడుతూ సర్వే నెంబర్ 54/5లో 2 ఎకరాల 5గుంటలు వారసత్వంగా సంక్రమించిందని, అధికారుల పొరపాటు కారణంగా తమకు చెందిన సర్వే నెంబర్ ఇతరులకు కేటాయించడం జరిగిందని వాపోయారు. నేటి వరకు కూడా ఆ భూమిలో సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అధికారులు చేసిన పొరపాటు వల్ల ఏడేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరణి పోర్టల్లో వివరాలు నమోదు చేసి కొత్త పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరారు.

# ఆర్టీసీని లాభాల్లోకి తీసుకరావటానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషిచేయాలి



**- ఆర్టీసీ జోనల్ ఈడి వినోద్‌కుమార్**



**మంథని - ప్రభాతవార్త:** ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుక రావటానికి సంస్థలోని ప్రతి ఉద్యోగి కృషిచేయాలని కరీంనగర్ జోనల్ ఈడి చెలిమెల వినోద్‌కుమార్ అన్నారు. మంథని ఆర్టీసీ డిపోను ఆయన ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిసరప్రాంతాలను పరిశీలించారు. సిబ్బంది నిర్వహించే విధులను వర్క్‌షాపులోని ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన రివ్యూ నిర్వహించారు. అధికారులు, ఉద్యోగుల పనితీరు, డిపోలో వస్తున్న లాభాలు తదితర అంశాలగురించి అధికారులతో సమాచారాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా బస్టాండ్‌ను తనిఖీ చేశారు. ప్రయాణికులు ఎక్కువగా ఉండే రూట్లకు అదనపు ట్రిప్పులను పెంచాలని సూచించారు. అదేవిదంగా ప్రయాణికులకు తగినవిధంగా సౌకర్యాలను బస్టాండ్‌లో కల్పించాలని సూచించారు. ఆయన వెంట రీజినల్ మేనేజర్ ఆవరేషన్ చందర్‌రావు, డిఎం శ్రీనివాస్, ఎస్‌టిఐ ఏంజల్, ఎఎంఎఫ్ రామస్వామి, సూపరిండెంట్ శంకరయ్యతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో ఈడి మొక్కనాటారు.

### అభివృద్ధి పేరిట వినాశకర విధానాలను

# అమలు చేస్తున్న పాలకులు

**- ఐఎఫ్‌టియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ అపర్ణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పాలకులు అభివృద్ధి పేరిట వినాశకర విధానాలను అమలు చేస్తున్నారని ఐఎఫ్‌టియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ అపర్ణ, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సోమవారం రెండవ రోజు జాతీయ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారితోపాటు జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, పి.ప్రసాద్, కుల్విందర్ సింగ్‌లు మాట్లాడారు. దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు అమ్మివేస్తూ సహజ వనరులను,దేశ సంపదను లూటీ చేస్తున్న ఆదాని, అంబాని లాంటి బడా కుబేరులకు బిజెపి మోదీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని అన్నారు. దేశంలో ఆకలి దరిద్రం, ధరలు పెరిగిపోవడం, ఒకవైపు పరిశ్రమల ప్రైవేటీకరణ లేబర్ చట్టాల రద్దు, ప్రజల నిరసనలపై తీవ్ర నిర్బంధం, ఫాసిస్ట్ చర్యల ద్వారా అణిచివేత కొనసాగుతుందని, పరిశ్రమల రక్షణ లేబర్ చట్టాల రక్షణ కోసం ప్రజా కార్మిక ఐక్య ఉద్యమాలలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు వికె పటోలే, కె.పొలారి, ఆర్.జనార్ధన్, వెంకటేశ్వర్లు, ఆశీష్, రాజేష్, భారతి, అరుణ, ప్రతాప్, ఐ.క్రిష్ణ, ఎ.వెంకన్న, ఈ.నరేష్, బి.అశోక్, చిలుక శంకర్ తదితరులున్నారు.




# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తాం

**- ది సింగరేణి భూనిర్వాసిత వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో కొనసాగుతున్న అద్దె వాహనాల నిర్వాహకుల సమస్యలను ఈ నెల 5లోగా పరిష్కరించని పక్షంలో 6 నుంచి సమ్మెలోకి వెళ్తామని ది సింగరేణి భూనిర్వాసితుల వెహికిల్ ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎంపిఎఫ్‌ను పూర్తి రద్దు చేయాలని, యూనిట్ రేట్ వేరియేషన్ విధానాన్నిపొందు పరచాలని, అద్దె వాహనాల యూనిట్ రేట్‌ను 2017 సంవత్సరం నుంచి పెంచడం లేదని, యూనిట్ రేట్‌ను పెంచాలని, ప్రస్తుతం నడుస్తున్న 3 సంవత్సరాల కాలపరిమితిని 6 సంవత్సరాలు పెంచాలని, ఇప్పటి నుంచి ఇచ్చే వాహనాలకు కూడా అదే కాలపరిమితిని కొనసాగించాలని, అదనపు కిలోమీటర్‌కు రూ. 20 పెంచాలనని తదితర డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే సమ్మెలోకి వెళ్లక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు తోట సమ్మయ్య, గాజనవేన శ్రీనివాస్, కొయ్యడ శంకర్, తోడేటి సదానందం తదితరులున్నారు.



# ప్రజావాణిలో 187 దరఖాస్తులు

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ గిరిమా అగర్వాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 187 దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై, అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 187 దరఖాస్తులను స్వీకరించగా అందులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 4, డీఈఓ 6, డిపిఓ 7, మున్సిపల్ కార్పొరేషన్‌కు 20, తహసీల్దార్ కొత్తపల్లి 9, తహసిల్దార్ కరీంనగర్ రూరల్ 11, తహసీల్దార్ చిగురుమామిడి 11, వారధి 11 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 108 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, ట్రైని జాయింట్ కలెక్టర్ నవీన్ నికోలస్, ఆర్‌డిఓ ఆనంద్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఘనంగా శాఖాంబరి ఉత్సవాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియాలో నెలకొని ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా వివిధ కూరగాయలు, పండ్లు, ఆకు కూరలతో అమ్మవారిని, ఆలయాన్ని అలంకరించి శాఖంబరి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు జీఎంల సతీమణులు, ఆలయకమిటీ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు బోనాలు ఎత్తుకొని ప్రదర్శనగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో లలితా సహస్ర నామ పారాయణం నిర్వహించారు. తదనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జీఎంల సతీమణులు సవితా మనోహర్, జయ సాంబయ్య, మాలతి సూర్య నారాయణ, పద్మ, శ్రీదేవి టివి రావు, విజయ వెంకటేశ్వర్లు, లేడీస్ క్లబ్ సభ్యులు బీనాసింగ్, నీరజ, స్వరూప తదితరులున్నారు.

## విద్యా బుద్ధి ప్రదాత గురువుకు వందనం చేసిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గురువు ద్వారానే సమాజంలో సద్బుద్ధి కలుగుతుందని, విధేయతకు మార్గం దొరుకుతుంది. తద్వారా ఉత్తమంగా జీవనాన్ని కొనసాగించవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆట్టహాసంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ గురువందన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువుల ద్వారా సమాజాన్ని ఉత్తమంగా నిర్మించవచ్చని, వారి సూచనలను అభివృద్ధికి పునాదులు వేస్తాయని అభిప్రాయపడుతూ పురాతన కాలం నాటి నుండి సనాతన భారతదేశంలో గురుకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, గురువుకు చాలా పవిత్ర ఉన్నదని వారు చెప్పారు. గురువు మార్గాని అనుసరించిన వారికి అత్యుత్తమ ఫలితాలు సిద్ధిస్తాయని పలు పురాణాల ద్వారా స్పష్టం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ గురువు నీకు వందనం లోకం చేస్తుంది, వందనం, గురువై దైవం, గురువే బలం నృత్యాలు చాలా ఆలోచింపజేవాయి. వేడుకలలో భాగంగా విద్యార్థుల అభ్యున్నతికై అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో పెను మార్పులు తెస్తు విద్యాలోకానికి మార్గదర్శకునిగా ఖ్యాతి ఘడిస్తున్న డాక్టర్ వి.నరేందర్‌రెడ్డిని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా మంత్రిత్వ శాఖ నుండి ఇన్నోవేషన్ అంబాసిర్ అవార్డు అందుకున్న పారమిత అధ్యాపకులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని వద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లలిత మోహన్ సాహుకు విద్యా మంత్రిత్వ వాఖ నుండి ఇన్నోవేషన్ అంబాసిడర్ అవార్డు అందుకున్నారు. విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈ ఆధ్వర్యంలో వారోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) గౌహతి జూన్ 26, 2023న చీఫ్ విద్యా మంత్రిత్వ శాఖ నుండి ఆవిష్కరణ అధికారులు అంకుష్‌ప్రకాష్ శర్మ, ఉద్యన్ సింగ్ తోపాటు ముఖ్య అతిథి డాక్టర్ దీపక్ శర్మ, ప్రొఫెసర్(ఐఐటీ గౌహతి) సాహుకు ఇనోవనవేషన్ అంబాసిడర్ సర్టిఫికెట్, మెమొంటోలతో సత్కరించి ప్రత్యేక ఐడీతో బ్యాడ్జ్ ప్రధానం చేశారు. ఈ ఇన్నోవేషన్ రంగంలో తన విలువైన సహకారం అందించినందుకు ఈ అవార్డు లభించిందని పాఠశాల డైరెక్టర్ అనూకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్, హన్మంత్‌రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా ఆషాడ పౌర్ణమి వేడుకలు

- శాఖంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ మహాదుర్గా అమ్మవారు

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి వేడుక ఘనంగా జరిగింది. దేవాలయంలోని శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహాదుర్గ అమ్మవారు శాఖంబరి అలంకరణలో సమస్త భక్త జనులందరికీ దర్శనమిచ్చారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి, గురు పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడంతో శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం భక్తజనంతో కళకళలాడింది.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహం

- విద్యారంగాన్ని విస్మరిస్తూన్న కేసీఆర్ ప్రభుత్వం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, కేసీఆర్ అండదండలతోనే ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారం చేస్తున్నాయని, పేద విద్యార్థులకు రాష్ట్రంలో చదువుకునే పరిస్థితి లేదని, కేసీఆర్‌కి విద్యార్థులపై ప్రేమ ఉంటే ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టే దమ్ము కేసీఆర్‌కి ఉందా అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు రామారావు వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మణికంఠ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాడని విద్యా కేజీ నుండి పిజి వరకు ఉచిత నిర్బంధ విద్య హామీ 10 ఏండ్లు అయిన నెరవేరలేదని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, యూనివర్సిటీలలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయలేదని, తెలంగాణ వస్తే కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ తరిమికొడుదం అన్నా కేసీఆర్ 10 ఎండ్లలో ఎన్ని తరిమరో, ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవని, సంక్షేమ హాస్టల్స్‌కి మెస్ ఛార్జీలు పెంపు లేదని, 2018 ఎన్నికల హామీ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజన హామీ ఇప్పటికీ అమలు కాలేదని, విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తూన్నా కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని మణికంఠ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్, కనకం సాగర్, కేశబోయిన రాము, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం పట్టణంలోని శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయాన్ని గోదావరితీరంలోని శ్రీగౌతమేశ్వర దేవాలయాన్నిఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భగవంతుని కృపతో నియోజకవర్గం ప్రజలందరు సంతోషంగా ఉండాలని ఆదేవిదంగా సకాలంలో వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, శశిభూషణ్‌కాచే, కుడుదుల వెంకన్న, కిషన్ తదితరులు ఉన్నారు.



# ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందించిన జీపీ ఉద్యోగులు



**బచ్చన్నపేట, జూలై 3 ప్రభాతవార్త :**
తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామపంచాయతీ ఉదోయగులు ఎంపీడీవో రఘురామకృష్ణకు సమ్మె నోటీసు అందించారు. ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా జేఏసీ నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి ఈనెల 6నుంచి తలపెట్టిన సమ్మెకు సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, పీఆర్సీ ప్రకారం సిబ్బందికి నెలకు రూ.19వేలు చెల్లించాలని, జీవో 60ప్రకారం వేతనాలు అందించాలని, స్వీపర్లకు నెలకు రూ.15,600, కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ఇతర స్కిల్ వర్కర్లకు రూ.19,500 చెల్లించాలని కోరారు. అదేవిధంగా పంచాయతీ కారోబార్లు, బిల్‌కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలన్నారు. జీవో 59ని రద్దుచేయాలని, మల్టి పర్పస్ విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే వివిధ కేటగిరిలకు చెందిన వారిని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పై డిమాండ్ల సాధనకు ఈనెల 6నుంచి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్, లలిత, శ్రీనివాస్, రాజిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

## 8న బీజేపీ చలో వరంగల్‌కు వేలాదిగా తరలిరండి



**పాలకుర్తి, జూలై 3 ప్రభాతవార్త :**
ఈనెల 8వ తేదీన ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటనను పురస్కరించుకుని హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలగ్రౌండ్స్‌లో నిర్వహించే సేవాసు పరిపాలన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దగాని సోమయ్య రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పేదల వ్యతిరేక వైఖరిని ఎండగట్టే విధంగా బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు దామోదర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమాన్, మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, రామారావు, సోమేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రేయినర్ సర్టిఫికెట్ అందుకున్న సతీష్



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త :**
ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినర్వా హోటల్‌లో జరిగిన ట్రేనీ -ట్రేయినర్ వర్క్‌షాపులో మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మందపురం సతీష్ ట్రేయినర్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈసందర్భంగా సోమవారం సతీష్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండేషన్ చేపట్టిన ఇంటికో స్పీకర్.. ఊరికో ట్రెయినర్ కార్యక్రమంలో భాగంగా గతంలో 30రోజులపాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించి ఇందులో క్వాలిఫై అయిన స్పీకర్లకు రెండురోజుల పాటు సికింద్రాబాద్‌లో మినర్వా హోటల్‌లో ట్రెయినింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ట్రెయినింగ్ కి ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ మార్గదర్శనం చేయగా కోఆర్డినేటర్ సీనియర్ సైకాలజిస్ట్ అండ్ మోటివేషనల్ స్పీకర్ నలినీ వారి ట్రెయినర్స్ సుధీరన, శ్యాంరాథోడ్, మహేష్, శ్రీనివాస్, యాదగిరి, రాజశేఖర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్2 సినిమా ఫేం ప్రదీప్, ఫీదా ఫేం గీతా భాస్కర్ హాజరై సర్టిఫికెట్లను అందించారని తెలిపారు. ఆనందంగా ఉందని సతీష్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఇమాన్యుయల్ రాజు ఆర్థికసాయం



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త :**
డివిజన్‌కేంద్రానికి చెందిన గుంటి లక్ష్మీ, మాచర్ల వెంకటమ్మ అలాగే మాజీ ఎంపీటీసీ గట్టు రమేష్ మాతృమూర్తి గట్టు రాజమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు సింగపురం ఇమాన్యుయల్ రాజు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య గ్రామశాఖ అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, సీనియర్‌నాయకులు మార్క శ్రీనివాస్, గట్టు కోటి, నక్క పాపయ్య పాల్గొన్నారు.

## మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**కొడకండ్ల, జూలై 3 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో మంగళవారం మండలపార్టీ కార్యాలయంలో జరిగే మంత్రి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని సోమవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం 8గంటలకు లక్ష్మక్కపల్లి గ్రామంలో అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమం అనంతరం కొడకండ్ల మండలపార్టీ కార్యాలయంలో 9.30గంటలకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, మండల పార్టీ ప్రజాప్రతినిధులు, అన్నిగ్రామాలల నుంచి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## విజ్‌డమ్ పాఠశాలలో బాలబాలికలకు ప్లాస్టిక్ నిర్మూల పైన అవగాహన కార్యక్రమం



**నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త**
అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాక్ ఫ్రీడే సందర్భంగా స్థానిక స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో విజ్‌డమ్ పాఠశాలలో బాలబాలికలకు ప్లాస్టిక్ నిర్మూల పైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నూతన సమాజం కొరకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సహాయం అందిస్తాయి కాని అవి మన భూమిని కలుషితం చేస్తున్నాయి. కాబట్టి ప్లాస్టిక్ సంచులను తగ్గిద్దాం, విస్మరిద్దాం అని తెలిపారు. జీవ శైతిల్యం చెందే పదార్థాలను వాడదాం, ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరినారు. ప్లాస్టిక్ సంచుల వాడకం విడనాడి క్లాత్‌తో తయారుచేసిన సంచులనే వాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావిద్, ప్రిన్సిపల్ ప్రకాష్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయాలి



**దుగ్గొండి, జులై 3, ప్రభాతవార్త**
గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో సోమవారం హాత్‌సే హాత్ జోడో యాత్రం కార్యక్రమంలో భాగంగా దొంతి మాధవరెడ్డి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందన్నారు కానీ ఒక్కటి కూడా రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రల్ల బాబు, వేముల ఇంద్రదేవ్, కొలిపాక బిక్షపతి, బొనగాని ఆగయ్య, సౌడారపు బాలయ్య, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బచ్చన్నపేటలో విద్యుత్‌సరఫరా నిలిపివేత

**బచ్చన్నపేట, జూలై 3 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటలకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట సబ్‌స్టేషన్‌లో 11కేవీ మెయింటనెన్స్, ట్రీకట్టింగన ఉండడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు ఈ విషయంలో సహకారం అందించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతా

- ప్రతీ ఒక్కరూ నిబంధనలుపాటించాలి
- అంతర్రాష్ట్ర వాహనాలపై ప్రత్యేక దృష్టి
- ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కేంద్రం గుండా వివిధ రాష్ట్రాలకు నిత్యం వేలాది భారీ వాహనాలు నడుస్తున్నాయని, వాటి రాకపోకలను క్రమబద్ధీకరిస్తే రోడ్డు ప్రమాదాలను వంద శాతం నివారించడానికి అవకాశాలు ఉంటాయని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ అన్నారు. సోమవారం కార్యాలయంలో విలేకరులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి మీదుగా బైపాస్ రహదారి లేకపోవడం వల్ల రాజీవ్ రహదారి మీదుగా వాహనాలు రవాణా కావడం, ప్రమాదాలకు కారణంగా భావిస్తున్నామని అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య పెద్దగా లేదని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. దుకాణ దారులు వారి వ్యాపార సముదాయాల ముందు వాహానాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేసుకోవాలని, పార్కింగ్ నిబంధనలను పాటించని వారికి జరిమానాలు విధించబడునని



అన్నారు. వాహనదారులు సంబంధిత వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, మైనర్ల చేతికి బండ్లు ఇచ్చినట్లయితే వాహన స్వంతదారులపై కేసులు నమోదు చేస్తామని ప్రకటించారు. ప్రతీ ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించా లని కోరారు. ఇష్టాగోష్టిలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి పరిధిలో ఏ ట్రాఫిక్ సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

# నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

- పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదు
- కలెక్టరేట్ ముందు మహాధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, పట్టాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపి, డివైఎఫ్ఐ, వ్యాకస, ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ముందు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 112 రోజులుగా ఇండ్లు లేని నిరుపేదలు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని, ఎన్నికల సమ యంలో ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిందేమీ లేదని అన్నారు. గృహ లక్ష్మి పేరుతో ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామని అనేక రకాల ఆంక్షలు పెడుతూ నిజమైన నిరుపేదలకు ఇండ్లు రాకుండా పేదలను మోసం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వం నిర్బంధం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములల్లో ఇండ్లు నిర్మించుకున్న ప్రతీ ఒక్కరికి 125 చదరపు గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని, ఇండ్ల నిర్మాణానికి కేంద్రం 10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5లక్షల రూపాయల సహాయం అందించాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, వై.యాకయ్య, ఎర్రవెల్లి ముత్యం రావు, మహేశ్వరీ, సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, ఎస్.దిలీప్, బూడిద గణేష్, బిక్షపతి, జి.జ్యోతి, కొంటు సాగర్, మోదుపల్లి శ్రావణ్, ఆర్ల సందీప్, లావణ్య, ఫైముదా తదితరులున్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల, అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలి

- ఎఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ప్రైవేట్ పాఠశాలలో బుక్స్, స్టేషనరీ అమ్ముకాలను ఖండిస్తూ ప్రైవేట్ విద్యార్థులను మోసం చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విద్యా ప్రమాణాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పాఠ్య పుస్తకాల విక్రయాలను అరికట్టాలని కోరుతూ ఎంఇఓకు ఎఐఎస్ఎఫ్ నాయకులు స్టాలిన్ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫారం, టై, బెల్ట్ అని రకరకాల పేర్లతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తూ టెస్ట్ బుక్స్ గానీ, నోట్ బుక్స్ గానీ ఉన్న ధరలకంటే రెండింతలుగా వసూలు చేస్తూ చదువు చెప్పా ల్సిన పాఠశాలల్లోవ ఈళ్ల స్కూళ్ల పేర్లతో టెస్ట్ బుక్స్ను అమ్ము తున్నారని, అంతేగాకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ముక్కు పిండి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చేస్తున్న దోపిడీకి అడ్డుకట్ట వేసి పేద విద్యార్థుల తల్లిదండ్రులకు భారం మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



లేకపోతే ఎఐఎస్ఎఫ్ ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కల్వల శ్రీకాంత్, ఆర్నకొండ సాయిరాం, ఆజాద్ తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలుచేపట్టినట్లు అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. నిట్టూరు గ్రామంలో డాక్టర్ గంప రోహిత సహకారంతో ఉచిత డయాబెటిక్ క్యాంప్ ఏర్పాటు చేసి 64 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా అక్కడి ప్రైమరీ స్కూల్లో చదువుతున్న 96 మంది విద్యార్థులకు 11వేల రూపాయల విలువగల నోట్బుక్స్, పెన్నులను దాతలు బండ బాబురావు, డాక్టర్ పి.మల్లేశం సహకారంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. పెద్దపల్లిలోని అమర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 168 మంది విద్యార్థులకు సీనియర్ నేత్ర వైద్యులు డాక్టర్ ఎం.ఎ.బషీర్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జడ్పిహెచ్ఎస్ బోంపల్లి పాఠశాలలో 11వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్, పెన్నులను దాత మట్ట రాంరెడ్డి సహకారంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టి.వెంకటేశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, సెక్రటరీ వేల్పుల రమేష్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బండ బాబు రావు, డిస్ట్రిక్ట్ జాయింట్



సెక్రటరీ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జెసి రేకులపల్లి శశాంక, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కావేటి రాజగోపాల్, డాక్టర్ గంప రోహిత్, డాక్టర్ ఎ.బషీర్, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.




# ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



2023-24 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించే వొకేషనల్ కోర్సులైన టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు నేర్పించేందుకు ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. దరఖాస్తులతోపాటు నేర్పించే కోర్సు సర్టిఫికేట్స్, అనుభవం, విద్యార్హత సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్పోర్టు సైజ్ ఫొటో జత చేసి జిఎం కార్యాలయంలో అందజేయాలని, వివరాలకై పర్సనల్ డిపార్ట్మెంట్లో సంప్రదించాలని, దరఖాస్తులకు ఆఖరు తేదీ ఈ నెల 15 శనివారం లోపు అందజేయాలని సూచించారు.

# సఫాయి కర్మాచారి ఉద్యోగులకు ఘన సన్మానం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



ఏడు జోన్ల వారీగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న ఏడుగురు సఫాయి కర్మాచారి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా ముందు సఫాయి కర్మాచారి ఉద్యోగులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ విభాగంలో పని చేస్తున్న ప్రతీ ఉద్యోగికి బహుమతులు అందించారు. సఫాయి కర్మాచారి ఉద్యోగులు సేవలను కొనియాడారు. అదేవిధంగా స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి సురేష్బాబు, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, వంశీధర్, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.రమణ, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ తదితరులున్నారు.

# స్పందనలో విద్యార్థినీలకు మెహింది కార్యక్రమం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్కాలనీలోని స్పందన మోడల్ స్కూల్లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని విద్యార్థినీలకు మెహిందీ కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలకు ఉపాధ్యాయినీలు గోరింటాకు పెట్టి ఆషాడ మాస విశిష్టతను వివరించారు. విద్యార్థినీలు ఉత్సాహంగా గోరింటాకు పెట్టుకొని పాఠశాలలో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ఉపాధ్యాయులు వనిత, సుధారాణి, రిజ్వానా, అరుణ, జ్యోతి, అనూష, సూరజా తదితరులున్నారు.

# గ్రామాల పరిశుభ్రతపై దృష్టిసారించాలి

**- ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్యగౌడ్**

**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామాల్లోని సంపూర్ణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐసిడిఎస్ సిడిపివో ఎల్లయ్యగౌడ్ అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆరోగ్య సిబ్బందికి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై



సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ వర్షా కాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతపై దృష్టిసారించాలన్నారు. పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీవో ప్రదీప్ స్వచ్ఛ సర్వేక్షన్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అదనపు సిడిపివో సుచరిత, సూపర్‌వైజర్ శంకరమ్మ, వైద్యాధికారి, అన్ని గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్బంగా అయ్యప్ప సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణం, తిప్పాపూర్‌తో పాటు అయ్యప్ప ఆలయం సాయిబాబా ఆలయాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వారి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేష్, నిత్యానందరావు, నాగుల విష్ణుప్రసాద్, నాగుల మహేష్, చిరంజీవి, రవి, రాజేష్‌గౌడ్, పర్శరాములుగౌడ్, నక్క సాయితో పాటు ఆలయ కమిటీ నాయకులు వారాల దేవయ్య, కొండ దేవయ్య, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ఏనుగు మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
గురు పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట మాజీ ఎంపిటిసి అయిలవేణి రాజేందర్, కొండ కనకయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, విజయ్, పొన్నం రవిచంద్ర, అనిల్, భగవాన్, మహేష్, గౌతమ్, రవి తదితరులు ఉన్నారు.

## చిన్నారి గుండె ఆపరేషన్‌కు 50 వేల భారీ విరాళం అందించిన బైరదేవ్ యాదవ్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్ నీలిమ దంపతుల నాలుగు నెలల చిన్నారి గుండె ఆపరేషన్‌కు ప్రముఖ సామాజిక వేత్త, మానవతావాది, ప్రొడ్యూసర్ బైరదేవ్ యాదవ్ 50 వేల భారీ విరాళం అందించారు. కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన బైరదేవ్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తెలుసుకుని చలించిపోయారు.



తనవంతు సాయంగా 50 వేలు పంపించి గొప్ప మనసు చాటుకున్నారంర. ఇప్పటికే కథలాపూర్ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన బైరదేవ్ యాదవ్ చిన్నారికి సాయం చేయడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్పిటిసి నిధులతో బోరు మోటార్ మంజూరు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలోని గౌడ సంఘానికి జడ్పిటిసి బోరు మోటార్ మంజూరు చేసి బోరు మోటారు వేసే కార్యక్రమానికి జడ్పిటిసి భర్త, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామలింగారెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గౌడ సంఘం నేతలు బోరు మోటార్ మంజూరు చేసిన జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఛైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ నేత బుస్స లింగం, నక్క రవి, గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియామకం



**తంగళపల్లి, ప్రభాతవార్త**
జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ ఆదేశాల మేరకు సిరిసిల్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, తంగళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్‌ల చేతుల మీదుగా నియామకపత్రాన్ని గుండవేని మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ అకేని సతీష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్, సిరిసిల్ల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటియుసి నాయకులు లక్ష్మణ్ అన్నారు. సోమవారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఒకరికి 33 రూపాయలు ఇవ్వడంతో అవి సరిపోక కార్మికులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. గతంలో కార్మికులు పాఠశాలలో వంట మానేయడంతో ప్రభుత్వం నెలకు మూడు వేల రూపాయలు కనీస వేతనం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో కార్మిక కుటుంబాలు అప్పులపాలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నెల 13న కార్మికుల డిమాండ్ల సాధనకై ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జులై 4న సదరం స్లాట్ బుకింగ్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జులై 4న మంగళవారం ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 6, 20తేదీలలో నిర్వహించే క్యాంప్ స్లాట్‌ల కోసం దృష్టి లోపం ఉన్న వారు జులై 13 నాటి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జులై 17వ తేదీ స్లాట్ కోసం, వినికిడి లోపం గల వారు జులై 27 నాట ఇస్లాట్ నమోదు కోసం, జులై 4న ఉదయం 11.35గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని శ్రీధర్ తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో చలిమెడ పూజలు



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణం తిప్పాపూర్‌లోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చలిమెడ లక్ష్మీనరసింహారావు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.

## బాగున్నావ మధు.. ఇది మర్యాదపూర్వక కలయిక



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని 25వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మి మధు, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చలిమెడ లక్ష్మినరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని మార్కండేయనగర్‌లో సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి వస్తున్న క్రమంలో చలిమెడ లక్ష్మీనరసింహారావు గూడూరి మధులు అనుకోకుండా కలిశారు. బాగున్నావా మధు అని చల్మెడ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మధు ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై పలు అంశాలను చర్చించారు. వారి వెంట కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు సుంకపాక రాజు ఉన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చందుర్తి, ప్రభాతవార్త :** హైదరాబాదులోని హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం 4, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో (2023-24 విద్యాసంవత్సరం) 4,5 వ తరగతులు అడ్మిషన్ కోసం ఈ నెల 4 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి ఎంపికలు మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు తెలిపారు.

# యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షునిగా దేవునిపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కురుమ శ్రీనివాస్‌లను 5మెన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. స్థానిక హనుమాన్‌నగర్‌లోని భవానీ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6గంటలకు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లను, మహిళా విభాగం అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శిలను, పద్మశాలి సేవా సంఘం 5 మెన్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం 5మెన్ కమిటీ నాయకులు బండారి రాజమల్లు, అడిచర్ల వెంకట నర్సయ్య, నెల్లి కనకయ్య, కందికట్ల సమ్మయ్య, జల్లి శంకర్, గుండేటి ప్రభాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు భీమనాథుని విజయ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరీ, దుబ్బ కుమారస్వామి, బుర్ర ప్రభాకర్, కట్కూరి శంకర్, కుంట తిరుపతి, అడేపు శ్రీనివాస్, చిందం రాజేందర్, త్యాగం శ్రీనివాస్, దామరశెట్టి ఉమా మహేష్, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మంథని - ప్రభాతవార్త
గురుపౌర్ణమిని పురస్కరించుకుని మంథని పట్టణంలో విద్యార్థి యువత కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. పూర్వవిద్యార్థి మాడిశెట్టి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తమకు చిన్నతనంలో విద్యానేర్పిన గురువలు తంగళ్లపల్లి గోవర్ధన, తంగళ్లపల్లి మదూకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ తమకు చిన్నతనంలో విద్యనేర్పిన గురువులను ఈ సందర్భంగా సన్మానించుకోవటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి, చందుపట్ల సుధాకర్‌రెడ్డి, పొరెడ్డి వెంకటరెడ్డి, బాపు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ విజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటిశుక్ల శస్త్ర చికిత్సలు



మంథని - ప్రభాతవార్త
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46మందికి ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్సలుచేయించటానికి మంథని లయన్స్ క్లబ్ విజన్ ఆధ్వర్యంలో సోమవారం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వీరికి ఉచిత రవాణతో పాటు భోజన వసతి కలి ్పంచామని కంటివైద్యుడు లయన్ దత్తాగౌడ్ తెలిపారు. అదేవిదంగా వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయటానికి సహకరించన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఛార్టర్ట్ గవర్నర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్‌చైర్మన్ లయన్ చిదుర రమేశ్‌కు లయన్స్‌క్లబ్ విజన్ కార్యదర్శి చందు, కోశాదికారి అబ్దుల్‌వాసే, డైరక్టర్లు గౌస్ హుస్సేన్, బుద్దార్థి సతీష్‌కుమార్, శంషీర్ అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షులు చల్లా సమ్మయ్య, కేశనపల్లి గ్రామంలో మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప అనారోగ్యంతో బాధ పడుతుండగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సోమవారం పరామర్శించారు. ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీష్ తదితరులున్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



వెంకటాపురం(నూగూరు), జూలై 03, ప్రభాతవార్త:
గురుపౌర్ణమి పురష్కరించుకోని సోమవారం నాడు సాయిబాబ అలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం నుంచే హారతి కార్యక్రమంతో మొదలై విగ్నేశ్వరపూజ, అభిషేకాలతో ముగించారు. అలయ నిర్వహకులు ప్రత్యేకరోజు కావడంతో అలయాలను పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకోవడంతో వారికి ఇబ్బందులు తలెత్తకూండా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. స్దానిక శివాలయంలోని సాయిబాబ మందిరం, పెట్రోల్‌బంక్ సమీపంలోని అలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో కమీటి సభ్యులు వెల్పురి లక్ష్మీనారయణ, కలకోట సంతోష్, మోదాల సంతోష్, వెల్పురి గోపాలకృష్ణ, జాగర శాంతమూర్తి, ముడుంబా శ్రీనివాస్, బోల్లె సునీల్, కోలిపాక రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## పందెం రాయుళ్ళ అరెస్టు

వెంకటాపురం(నూగూరు), జూలై 03, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ముకునూరుపాలెం సమీపంలోని అటవీప్రాతంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారు అనే సమాచారంతో సోమవారంనాడు పోలీసులు కోడిపందరాల స్దావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 8మంది వ్యక్తులు, పందాలకు ఉపయోగించే కత్తులు, నాలుగువేల రూపాయల నగదు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై కోప్పుల తిరుపతిరావు తెలిపారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు, గుడుంబా తయారుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని యువత సన్మార్గంలో పయనించాలని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే శిక్ష తప్పదు అన్నారు ఈదాడుల్లో ఏఎస్సైలు పురుషోత్తం, అక్బర్‌పాషా స్దానిక పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## చిన్నారి వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన చల్లా



మంథని - ప్రభాతవార్త
మంథని డివిజన్‌లోని రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కారుపాకల సతీష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన కుమారుడు సిద్దార్థకు రెండు కాళ్లు విరిగి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. లారీ డీకొనటంతో గత మూడు రోజుల క్రితం సతీష్ చనిపోగా అతని కుమారుడు సిద్దార్థకు కాళ్లు విరిగిపోయాయి వీరి పరిస్తితి దయనీయంగా ఉండటంతో నారాయణరెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామార్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం




మంథని రూరల్ - ప్రభాతవార్త
మంథని పోలీసుస్టేషన్‌కు నూతనంగా నియమాకమైన ఎస్సై ఎ. మధుసూదన్‌రావును సోమవారం మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిదంగా మంథని మండలంలో సంవత్సరంపైగా సేవలు అందించిన ఎస్సై వెంకటేశ్వర్‌ను కూడ వారు సన్మానించి వీడ్కొలు పలికారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులతో పోలీసుల సంబంధాలు మరింత మెరుగుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బడికెల నర్సయ్య, బీముని పుష్ప వెంకటస్వామి, అలువెల్లి స్వరూప వీరారెడ్డి, రొడ్డ మమత శ్రీనివాస్, తమి ్మశెట్టి కవి రమేశ్, పోగుల సదానందం, ఎరుకల తిరుపతమ్మ రవి, ఎరవెల్లి నరేశ్‌రావు, కుంట రాజు, తొకల శైలజ నర్సయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అందజేసిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టుకు చెందిన బొద్దున మోహన్ అనే యువకుడు గత నెల 12న తక్కలపెల్లి ఆటోలో ప్రయాణిస్తుండగా తన ఒప్పో ఫోన్ ఎక్కడో పడిపోయింది. ఈ మేరకు బాధితుడు మోహన్ పోలీసులు ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ సిఈఐఆర్ ద్వారా అట్టి సెల్‌ఫోన్ కనుక్కొన్నారు. ఈ మేరకు సోమవారం అట్టి సెల్‌ఫోన్‌ను బాధితుడు మోహన్‌కి మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో మల్యాల ఎస్ఐ తీగల అశోక్, కుమార్‌స్వామిలు అందజేశారు.



# పేపర్ విమానాలను గాల్లో ఎగరవేస్తూ నిరసన

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలకుర్తి మండలం బసంతనగర్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ అలసత్వం ప్రదర్శిస్తున్నాయని బిఎస్‌పి నాయకులు దేవనూరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పేపర్ విమానాలను గాలిలో ఎగరవేస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి రామగుండం నియోజక వర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో బసంతనగర్ విమానాశ్రయం ఏర్పాటు చేసినట్లయితే ఉత్తర తెలంగాణ ప్రాంతానికే తలమానికంగా నిలుస్తుందని, ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. దేవనూరి సంపత్ కుమార్ మాట్లాడుతూ బసంతనగర్ విమానాశ్రయం ఏర్పాటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత పార్లమెంట్‌లో ఇంత వరకు ఈ విషయంపై మాట్లాడలేదని, అసలు పెద్దపల్లికి ఎంపి ఉన్నాడా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి సీనియర్ నాయకులు జనగామ మల్లయ్య, గడ్డం శేషాద్రి, శ్యాం, మాదాసు నర్సయ్య, దుర్గం సతీష్, బూడిద సునీత, దుర్గం సౌజన్య, బూడిద పర్వ, కొడపెల్లి భాగ్య, బూడిద జమున, ఇంజపురి సుందరమ్మ, బూడిద శ్యామల, బూడిద స్పందన, బూడిద అనసూర్య తదితరులున్నారు.



# విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ఈ నెల 4న ఉదయం 10గంటలకు మంథని నియోజక వర్గ కేంద్రంలోని బొక్కలవాగు వంతెనపై జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమాన్‌పూర్ బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు మేకల సంపత్ యాదవ్, బాధ్రపు మల్లేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కరపత్రాలను, గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ హాజరవుతారని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండ్లి నారాయణ, బిఆర్ఎస్ నాయకులు నడిగొట్టు సంపత్, కొయ్యడ రవి, మేర్గు వెంకటేశ్వర్లు, పొట్ల శంకర్, చొప్పరి తిరుపతి, నీల రాజయ్య, నరిగె మల్లేష్, కాస రవి, కమ్మగోని అనిల్ తదితరులున్నారు.



## అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించకపోవడం అహంకారానికి నిదర్శనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎంతో మంది సినీ ప్రముఖులకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం సాయిచంద్ కూడా అదే గౌరవాన్ని ఇవ్వాలనే ఆలోచన రాకపోవడం అహంకారానికి నిదర్శనమని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. కళాకారులు, తెలంగాణ మంత్రి స్థాయి నాయకుడు, ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ దహన సంస్కారాలలో జరిగిన అవమానంపై తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మేదర్ బస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఖండిస్తూ తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో నాయకులు జి.అఖిల్ వర్మ, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చిట్యాల మోహన్ రెడ్డి, చెరుకు పైడి, పొన్నం రజిత, గోగుల రవీందర్, ప్రణీత రెడ్డి, రాజేందర్, మోహన్ రావు తదితరులున్నారు.



# ప్రశ్నించే జర్నలిస్టులను బెదిరిస్తే చావు దప్పు కొడుతాం

## - దప్పు కళాకారుడు, సీనియర్ జర్నలిస్టు అంబాల ప్రభాకర్

జమ్మికుంట, ప్రభాతవార్త.

ప్రశ్నించే జర్నలిస్టులను బెదిరిస్తే చావు దప్పు కొడతామని దప్పు కళాకారుడు, సీనియర్ జర్నలిస్టు అంబాల ప్రభాకర్ అన్నారు. ఐటీవల నీతి, నిజాయితీ గల జర్నలిస్టు నిజాన్ని నిర్భయంగా, విశ్లేషణాత్మకంగా ఆధారాలతో సహా తమ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రచురిస్తున్న లేడీ డైనమిక్ యువ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ సోదరి తులసి చందును మతోన్మాద కుక్కలు చంపుతానని బెదిరిస్తూ సామాజిక మాధ్యమాలలో అసభ్య పదజాలాలతో ఫేక్ అకౌంట్లను క్రియేట్ చేసి ట్రోల్ చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తీవ్రంగా ఖండించారు. ఈ బెదిరింపులు మానుకోక పోతే మీకు, మీ పార్టీకి చావు దప్పు కొట్టక తప్పదని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచిన తినడానికి తిండి, ఉండటానికి ఇళ్ళు, కట్టుకోవడానికి బట్ట కూడా లేక ఎందరో నిరుపేదలు కష్టాలతో, కన్నీళ్లతో జీవితం గడుపుతున్నారని, నాణ్యమైన విద్య, వైద్యం అందక ఎందరో మరణిస్తున్నారని అన్నారు. ఆసమస్యలను పట్టించుకోకుండా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 9 ఏళ్ల గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తూ, ప్రజా వ్యతిరేక చట్టాలను ఎన్ని తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని తులసి చందు తమ యూట్యూబ్ ఛానెల్‌లో ఆధారాలతో సహా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేయాలనే గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్న జర్నలిస్టులపై కాదు మీద మీ ప్రతాపం అని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి జర్నలిస్టులందరం ఐక్యంగా పోరాడి మతోన్మాద కుక్కలను తన్ని తరిమివేస్తూ మీ పార్టీని భూస్థాపితం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.



# ఈ నెల 5న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ఈ నెల 5న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన కమాన్‌పూర్ మండల స్థాయి ఎంపిక పోటీలు స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 4, 5వ తరగతి విద్యార్థులకు ఉంటాయని మండల విద్యా శాఖ అధికారి, మండల ఎస్‌జిఎఫ్ చైర్మన్ పల్లెపాటి సంపత్ రావు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి స్కూల్స్‌లో ప్రవేశానికి అర్హులని తెలిపారు. మండల స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనే వారు మండల ఎస్‌జిఎఫ్ సెక్రటరీ, పిఈటి ప్రకాష్‌ను 9492462292నందు సంప్రదించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నాయని, మండలం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొని స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్లు సాధించాలని ఎంఇఓ పి.సంపత్ రావు ఆకాంక్షించారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో గల షిర్డీ సాయి బాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు, ఆలయ నిర్వాహకులు కాల్వ ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా మాజీ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు, మాజీ కమాన్‌పూర్ ఎంపిపి కోలేటి మారుతి, పారిశ్రామిక వేత్త కోలేటి నాగభూషణం, కుటుంబ సభ్యులు గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని బాబుకు పూజలు చేశారు. అనంతరం సాయి బాబా ఆలయం చుట్టూ గ్రానైట్ వేయిస్తామని ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

## ఐఐఐటి బాసర కౌన్సెలింగ్‌కు ఎంపికైన కమాన్‌పూర్ విద్యార్థినిలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.





జడ్పీహెచ్ఎస్ కమాన్‌పూర్‌లో చదివి, పదవ తరగతి ఉత్తీర్ణులైన ఈరవేణి అక్షయ, అరికిళ్ల అంజలి ఐఐఐటి బాసరలో 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ కోర్సులో ప్రవేశానికి మొదటి విడత కౌన్సెలింగ్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కమాన్‌పూర్ మండల విద్యాశాఖాధికారి పల్లెపాటి సంపత్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు,సత్యనారాయణ వ్రతం,మద్యాహ్న హారతి,పల్లకి సేవా నిర్వహించారు.అనంతరం కీ.శే వీరబత్తిని రాయబోసు కుటుంబ సభ్యులు భార్య,కుమారులు,కోడళ్లు వీరబత్తిని సాయమ్మ,లక్ష్మి నారాయణ,జమున,వీరబత్తిని ప్రసాద్,సహస్ర,వీరబత్తిని గోపికృష్ణ,అన్నపూర్ణలు 500 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్,పోసు సత్తయ్య,ఏనుగు ఆదిరెడ్డి,ఎల్లం శ్రీనివాస్,నారకట్ల మహిపాల్,పాలకుర్తి శ్రీనివాస్,కొత్తూరి స్వామి,ఆలయ పూజారి నాగరాజు



శ్రీనివాస్,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పట్టణాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో 8వ,9వ వార్డులలో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా వార్డులలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎల్ఈడి వ్యాన్ ద్వారా చూపిస్తూ వివరిస్తూ వార్డులో పర్యటించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.మహిళలు ఎమ్మెల్యేకు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు.వార్డులో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 8వ వార్డులో 1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని,గోత్రాల,బుడగ జంగాలు,ఇతర కుల సంఘాలకు నిధుల కేటాయింపు చేశామని,4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని,మెడికల్ కాలేజి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు వల్ల బీద మద్య తరగతి ప్రజలకు ఉపయోగం జరుగుతుందని అన్నారు.800 మీటర్‌ల పొడువునా యావర్‌రోడ్డు విస్తరణ చేయడం జరిగిందని అన్నారు.4 కోట్లతో సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్,ఆలయాలు,మజీద్‌ల అభివృద్ధికి నిధుల మంజూరు,10 కోట్లతో జగిత్యాల పట్టణంలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి,బస్తి దావాఖానల ఏర్పాటు వల్ల ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందుతుందన్నారు.ఆసరా,కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్,రైతు బంధు,రైతభీమా ద్వారా అనేక మంది లబ్ది పొందుకుంటున్నారన్నారు.పట్టణంలో నెలకు 3 కోట్ల 60 లక్షలు,ఏటా 45 కోట్ల వరకు నిధులు సంక్షేమ పథకాల నిమిత్తం మంజూరు అయ్యాయని,అభివృద్ధి కోసం మరో 600 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని మొత్తంగా 1000 కోట్లు నిధులు జగిత్యాల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కేటాయించారని అన్నారు.జగిత్యాల పట్టణ నీటి గోస తీర్చడానికి మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయడం జరిగిందన్నారు.గురుకుల





పాఠశాలల,జూనియర్,డిగ్రీ కళాశాల ఏర్పాటు వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు చాలా ఉపయోగమని అన్నారు.రాష్ట్రంలో విద్యవైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌గోలిశ్రీనివాస్,కౌన్సిలర్‌లు మల్లవ్వ,తిరుమలయ్య,శ్రీల తరా మ్మోహన్‌రా వు,నాయ ౹కులు భూ మాగౌడ ్,రమేష్,నరేష్,గంగాధర్,సమిండ్లశ్రీనివాస్,ఆనంద్‌రావు,కృష్ణరావు,శ్రీనివాస్,పూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పాఠశాలకు

## వాటర్ కూలర్,నోట్‌బుక్స్ పంపిణీ

వెల్గటూర్,ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నూతన లయనిస్టిక్ ప్రారంభం సందర్భంగా గొడిశెలపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలకి లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి ఆధ్వర్యంలో కమల ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో రూ.25 వేల విలువైన వాటర్ కూలర్,78 మంది విద్యార్థులకు రూ.13 వేల విలువ గల నోట్‌బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 2వ ఉప గవర్నర్ లయన్ సింహరాజు,కోదండ రాములు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సమాజహితమైన కార్యక్రమాలు ఎన్నో చేపడుతూ పాఠశాలకు ఆర్థికంగా వాటర్ కూలర్‌ను,విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు అందించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కాబినేట్ సెక్రటరీ లయన్ వెంకటరమణరెడ్డి,అదనపు సెక్రెటరీ లయన్ జయపాల్‌రెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు,ట్రెజరర్ లయన్ గంట్ల



రాంచంద్రారెడ్డి,ఉపాధ్యాక్షులు లయన్ మీసాల సత్యనారాయణ,లయన్ కుమారస్వామి,పాఠశాల ప్రదానోపాద్యాయులు తిరుమల,ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఎస్ఎంసి చైర్మన్ శంకరయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఉపాద్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలుగుబంటి దాడిలో రైతుకు గాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన రైతును సోమవారం రోజున ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచిన ఘటనలో రైతు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కత్తుల బాలయ్య అను వ్యక్తి వేకువ జామున ఉదయం 5 గంటల ప్రాంతంలో తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గరికి వెళుతుండగా ఉల్లంపల్లి రోడ్డు వైపు గల పొట్టి గుట్ట సమీపంలో ఎలుగుబంటి హఠాత్తుగా మీద పడి దాడి చేసి కుడి చేయిని కరిచి గాయం చేసినట్లు తెలిపాడు. చికిత్స నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఒకే చోట కరవడంతో రైతు తెలివిగా తప్పించుకోవడంతో ప్రాణాప్రాయం తప్పినట్లు తెలిసింది.

# కుక్కల దాడిలో ఏబై గొర్రెలు మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కుక్కల దాడిలో ఏబై గొర్రెలు మృతి చెందిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన అంబటి మల్లయ్యకు చెందిన గొర్రెల మందలోకి తెల్లవారిజామున కుక్కలు చొరబడి గొర్రెల మందపై దాడిచేశాయి. వెళ్లి చూసేసరికి మందలోని ఏబై గొర్రెలు మృత్యువాతకు గురయినట్లు భోరున విలపించారు. గొర్రెల మృతితో దాదాపు 5 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే పశువైధ్యాదికారి సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్, షిఫ్ ఆండ్ గోట్ ఛైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్‌లు అంబటి మల్లయ్య వద్దకు వెళ్లి పరమర్శించారు. ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా కృషి చేస్తామని బాధితునికి మనోధైర్యం కల్పించారు.

# అంగరంగ వైభవంగా సాయి సచ్చరిత్ర పారాయణం

జగిత్యాల,ప్రభాతవార్త :



స్థానిక బైపాస్‌రోడ్డు లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా సాయి సచ్చరిత్ర పారాయణం ఎంతో వైభవంగా జరిగింది.సోమవారం పారాయణం సమాప్తి అయ్యింది.వ్యాస పౌర్ణమి సందర్భంగా భక్తుల స్వహస్తాలతో శిరిడి సాయి నాథుని పాదుకలకు పంచామృత అభిషేకం చేసి,వ్యాస పూజ జరిపారు.అనంతరం అన్నదానం జరిగింది.ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్‌కుమార్,నాగుల కిషన్‌గౌడ్,మారకైలాసం,రామ్ కిషన్‌రావు,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,రవిచంద్ర,కంచి కిషన్,చిలకమారి గంగాధర్,మారుతిరావు,తిరుపతి,మారుతి,మానాల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురావాలని దేవాలయాల్లో అభిషేకాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని జూలపల్లి గ్రామంలో గల దేవాలయాల్లో గ్రామ రైతులు, ప్రజలు సమృద్ధిగావర్షాలు కురవాలని కోరుకుంటూ ఆయా ఆలయాల్లో దేవతలకు జలాభిషేకాలు చేశారు. పోచమ్మ, హనుమాన్, పెద్దమ్మ, బీరన్న, మల్లికార్జున స్వామి, వరాలమ్మ దేవాలయాల్లో రైతులు కొత్త కుండల్లో నీటితో దేవతా మూర్తులకు జలాభిషేకం చేశారు. వరుణదేవుడు కరుణించి వర్షాలకు కురిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, ఎంపిటిసి సభ్యులు శవ్వ శంకరయ్య, అబ్బిడి వినోద, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు సాన రామక్రిష్టా రెడ్డి, గ్రామ పెద్దలు బూస తిరుపతి, ఎలబోయిన బాలకుమార్, ఎలబోయిన రాంమూర్తి, ఎలబోయిన తిరుపతి, మిడిదొడ్డి సుధాకర్, మారవోయిన ముత్యాల్, జంగలి కుమార్, నరిగే పర్వతాలు తదితరులున్నారు.



# అర్జీదారుల సమస్యలను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలి





### - జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి పలు సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు.భూ సంబంధం, ఉపాధి, ఫించన్లు, తదితర అంశాలపై ధరఖాస్తులను స్వీకరించి,వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ,సమస్యను పరిశీలించి సాధ్యాసాధ్యాల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ సమస్యలపై 22 ధరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 56 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారిగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వలని అన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని,తిరసరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తు లిఖిత పూర్వకంగా వివరణ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ







**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సిఎంఆర్ రైస్, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో చర్చిస్తూ జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా ప్రత్యేక మానిటరింగ్ చేయాలని, ప్రతీ రోజూ స్టాక్ వివరాల సమాచారం అందించాలని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్త వహించాలని, ప్రణాళిక ప్రకారం అవసరమైన మేర ఎరువులు విత్తనాలు ముందుగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మంథనిలో గుర్తించి భూమిపట్టాలను అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా మొక్కలు నాటేందుకుఅ వసరమైన మేర ఉపాధి హామీ పథకం కింద ఫిట్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. బిసి కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం కింద వచ్చిన దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. సమావేశంలో డిఎఫ్ఓ శివయ్య, జిల్లా గ్రామానాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా సహకార అధికారి మైఖేల్ బోస్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, సంబంధిత అధికారులున్నారు.

# ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు పంపాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనే వారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2023 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించి ఆరు వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫొటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నెంబర్ 9100678543కు వాట్సప్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈడిఎం కవిత, టిఎస్ఐసి ప్రతినిధి ప్రణయ్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.

### బెస్ట్ అవైలబుల్‌స్కూల్స్‌లో I, 5వ తరగతులలో

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 1, 5వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్‌లో 70 సీట్లు, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో 73 సీట్లు కేటాయించబడినవని, పెద్దపల్లి జిల్లాకు చెందిన వారై ఉండి, గ్రామీణ స్థాయి వారు ఒక లక్ష 50వేలు, పట్టణ స్థాయి వారికి 2లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని, ఈ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరే విద్యార్థుల వయస్సు 2017 జూన్ 1 నుంచి 2018 మే 31 మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత కలదని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, లేక సెల్ నెంబర్ 9010136407, 9908261045లో సంప్రదించాలని తెలిపారు.

## నూతన ప్రాజెక్ట్ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరణ




**రామగిరి-ప్రభాతవార్త:** ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని నందు ప్రాజెక్ట్ అధికారిగా కె.రాజెందర్ సోమవారము పదవి బాధ్యతలు చేపట్టారు.జిఎం కార్యాలయం నందు ఆర్జీ3 ఏరియా జిఎం ఎన్.సుధాకర్ రావు కు వారి చేరిక పత్రాన్ని అందజేసి పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు ముందు ఉన్నటువంటి ప్రాజెక్ట్ అధికారి ఎం.నరెందర్, ఇటీవలె బెల్లంపల్లి ఏరియాకు ఎస్ఓటు జీఎంగా బదిలీ అయ్యారు.

### సీజనల్ వ్యాధుల కట్టడికి

# పకడ్బందీ చర్యలు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

### - విద్యా సంస్థల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల కట్టడికి పకడ్బందీగా చర్యలు తీసుకోవలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణపై సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు అధికం కావడం వల్ల సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఆదివారం జిల్లాలోని విద్యా సంస్థలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. దోమల నివారణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కట్టడికి మండలాల వారీగా రీవ్యూ నిర్వహించాలని సూచించారు. నీరు నిల్వకుండకుండా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి రాజమౌళి, డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

